RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in


మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 141 | ఆదివారం, జులై 7, 2024 | పేజీలు : 4

## ఈ నెల 22 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ: కేంద్రంలో ఎన్డీయే 3.0 ప్రభుత్వం వచ్చాక మొదటిసారిగా పూర్తి స్థాయి పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్నారు. జులై 22 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగనున్నాయి.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. నిర్మలా సీతారామన్ తాజాగా ఆర్బీఐ గవర్నర్ తో సమావేశమయ్యారు. బడ్జెట్ కేటాయింపుల అంశంపై చర్చించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఏడోసారి.

## బిఆర్ఎస్‌కు మరో షాక్.......




హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారం కోల్పోయి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిఆర్ఎస్ పార్టీకి వరుసుగా షాకులు తగులుతున్నాయి. కారు గుర్తుపై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలోనే గులాబీ బాస్‌కు మరో షాక్ తగిలింది. తాజాగా, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి శనివారం ఉదయం సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ సమస్య బాధితులే..! జాగ్రత్తగా లేకపోతే అంతే సంగతి..!



ఇందుకు సంబంధించిన షాకింగ్ డేటాను కేంద్రమంత్రి వెల్లడించారు. న్యూఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి జితేంద్ర సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి మూడో వ్యక్తికి ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. మధుమేహం, ఇతర జీవక్రియల రుగ్మతలతో వచ్చే ఈ వ్యాధి ప్రమాదం మద్యం తాగని వారిలోనూ వేగంగా పెరుగుతుదన్నారు. పాశ్చాత్య దేశాలు, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (%చీూఖీూణ%) కేసులు చాలా వరకు ఊబకాయుల్లో కనిపిస్తున్నాయన్నారు. అయితే, భారతదేశంలో ఊబకాయం లేనివారిలో 20శాతం మంది కూడా బాధితులుగా మారారన్నారు. ఈ కాలేయ వ్యాధికి సకాలంలో చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన, ప్రాణాంతక సమస్యలకు కూడా దారితీస్తుంది. లివర్ సిర్రోసిస్, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ప్రసంగంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కాలేయ సిర్రోసిస్ నుంచి కాలేయ క్యాన్సర్ వరకు తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని కలిగిస్తుంది.

## పూరీ జగన్నాథుడి 'రత్న భండార్' తెరిచేందుకు.. 9న హై లెవల్ కమిటీ భేటీ..!



దేశంలోని ప్రముఖ ఆలయాల్లో పూరీలో జగన్నాథ దేవాలయం ఒకటి. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నది. 12వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి దర్శనమిస్తాడు. ఆలయానికి రత్నభండాగారం ఉంటుంది. దీంట్లోనే జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రల ఆభరణాలు భద్రపరుస్తుంటారు. అనేకమంది రాజులు, భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను ఈ రత్న భాండాగారంలోనే దాచి పెట్టారని.. ఇందులో ఉన్న ఆభరణాల విలువ వేలకోట్లు ఉంటుందని పేర్కొంటున్నారు. ఆలయ రత్న భండార్‌ను తిరిగి తెరిచేందుకు ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ చైర్మన్ జస్టిస్ విశ్వనాథ్ రథ్ ఆధ్వర్యంలో పూరీలో శనివారం కమిటీ తొలి సమావేశం జరిగింది. అయితే, భాండాగారాన్ని తిరిగి తెరిచేందుకు ఈ నెల 9న కమిటీ సమావేశమై తేదీని నిర్ణయించనున్నది. కమిటీ సమావేశం అనంతరం జస్టిస్ విశ్వనాథ్ రథ్ విలేకరులతో మాట్లాడుతూ.. లభ్యమైన పత్రాలు, రికార్డులను పరిశీలించిన తర్వాత పూరీ ప్రభుత్వ ఖజానాలో రత్నభాండార్ డూప్లికేట్ కీ ఉన్నట్లు తేలిందన్నారు. అందుకే మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. వచ్చే సమావేశంలో కమిటీ ముందు రత్నభాండార్ డూప్లికేట్ కీని సమర్పించాలని జగన్నాథ ఆలయ పరిపాలన (%ూజీూ%) చీఫ్ అడ్మినిస్ట్రేటర్, ప్యానెల్ మెంబర్ కన్వీనర్‌ను కోరినట్లు చెప్పారు. కొన్ని దశాబ్దాలుగా ఆలయ ఖజానా లోపలి గది తెరవలేదన్నారు. తెరుచుకోకపోతే తాళాలను పగులగొట్టేందుకు ప్రభుత్వ ఆమోదంతో ఎస్ఓపీని సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## పాతబస్తీలో అమిత్ షాపై నమోదైన కేసు ఉపసంహరణ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం హైదరాబాద్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై లోక్‌నభ ఎన్నికల ప్రచారం సందర్భంగా పాతబస్తీలో నమోదైన కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్న ఆరోపణలతో అమిత్ షాతో పాటు కిషన్ రెడ్డిపై మొఘల్‌పురా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ఉద్దేశపూర్వకంగా కోడ్ ఉల్లంఘించలేదని పోలీసులు పేర్కొన్నారు. అమిత్ షాపై నమోదైన కేసును వెనక్కి తీసుకుంటున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ తమ చీకటి పొత్తును కొనసాగిస్తూనే ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొన్న సింగరేణి బొగ్గు గనులు వేలంకు బీజేపీకి కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అరాచక పాలనను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించకుండా మౌనం వహిస్తుందన్నారు. తాజాగా అమిత్ షాపై నవోదైన కేసును కొట్టివేదయం.. ఇలా కాంగ్రెస్, బీజేపీ ఒకరికొకరు సహకరించుకుంటూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.


## బస్సులో పురుడుపోసిన మహిళా కండక్టర్‌కు సన్మానం..!

### ఆ చిన్నారికి జీవితకాలపు ఉచిత బస్ పాస్ ప్రకటన



ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. బస్సులో జన్మించిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడబిడ్డకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్‌లో ఎక్కారు. బహదూర్‌పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. డెలివరీ అనంతరం అనంతరం మెరుగైన వైద్యం కోసం బస్సులోనే సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో స్పందించి.. సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ సరోజ సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తల్లీబిడ్డను బస్సులోనే మెటర్నటీ ఆస్పత్రికి తీసుకెళ్లిన డ్రైవర్‌ను కూడా అభినందించారు. కండక్టర్ చాకచక్యంగా వ్యవహరించడంతోనే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు.

## ఈనెల 10 వరకు బల్కంపేట రోడ్డు మూసివేత.. ఎందుకంటే..?



ప్రధాన రహదారి ఇరువైపుల మూసివేశారు. వాహనాలను దారిమళ్లిస్తున్నారు. ఈ నెల 10న సాయంత్రం 8 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు వెల్లడించారు. ఎల్లమ్మ ఆలయంలో కల్యాణం పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డును మూసివేశామని చెప్పారు. అందువల్ల వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు. %-% అమీర్‌పేట, బేగంపేట నుంచి వస్తున్న వాహనాలను ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీదుగా సోనీ వైన్స్, ఉమేష్‌చంద్ర విగ్రహం మీదుగా పంపిస్తున్నారు %-% సనత్‌నగర్, ఫత్తేనగర్, బేగంపేట బైపాస్ రోడ్డు నుంచివస్తున్న వాహనాలను సిక్స్ ఫీట్ రోడ్డు నుంచి, బల్కంపేట బతుకమ్మ చౌరస్తా మీదుగా ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట మీదుగా తరలిస్తున్నారు. కాగా, ఈ నెల 9న ఎల్లమ్మ కల్యాణం జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఆలయ సమీపంలో నాలుగు చోట్ల వాహనాల పార్కింగ్‌కు పోలీసులు ఏర్పాటు చేశారు. ఫత్తేనగర్ రైల్వే సమీపంలోని ఫ్లైవోవర్ బ్రిడ్జి కింద ఇరు వైపులా, బల్కంపేట ప్రకృతి చికిత్సాలయం, ఎస్ఆర్‌నగర్‌లోని రోడ్లు భవనాల శాఖ, అమీర్‌పేటలోని శ్రీ గురుగోబింద్‌సింగ్ ప్లే గ్రౌండ్‌లలో భక్తులు తమ వాహనాలు నిలుపుకోవాలని సూచించారు.

## 89వ పడిలో దలైలామా ధర్మశాలలో వేడుకలకు సిక్కిం సిఎం తమంగ్ హాజరు...



**ధర్మశాల :** టిబెటన్ల ఆధ్యాత్మిక నేత దలైలామా శనివారం 89వ పడిలోకి ప్రవేశించారు. టిబెటన్ ప్రవాస ప్రభుత్వంతో పాటు ప్రవాసంలోని టిబెటన్లు మెక్‌లియోడ్‌గంజ్‌లో దలైలామా ప్రధాన ఆలయంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. శనివారం ధర్మశాలలోని ప్రధాన ఆలయంలో థెక్‌చెన్ చోలింగ్ సుగ్లఖాంగ్ ప్రాంగణంలో సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ నిర్వహించిన 14వ దలైలామా జన్మదినోత్సవాలకు సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దలైలామా ప్రస్తుతం మోకాలి ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ దరిమిలా అమెరికాలో కోలుకుంటున్నారు.

గరుడ వార్త



## సంపాదకీయం

# ఇంకెంత మందిని బలి తీసుకుంటరు..?

శరణుజొచ్చి వచ్చిన శత్రువునైనా కాపాడాలనేది ఒక నీతి ఉంది. మరి నమ్ముకొని వచ్చిన భక్తులను ఆ దేవుడు ఎందుకు కాపాడడం లేదు. ఈ మాట అంటే మూఢత్వానికి ఎక్కడ దెబ్బ వస్తుందోనని భయపడే మూఢులు ఈ సంఘటనలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. దేవుడికి కోపం వచ్చిందని ఒకరు అంటుంటే, ఏదో అపచారం జరిగితేనే ఇలా అయ్యిందని ఇంకొకరు సమర్థించుకుంటున్నారు. పాపాలు పెరుగుతున్నాయి కాబట్టే అలా చనిపోతున్నారని మరికొందరు నమ్మిస్తున్నారు. కానీ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో లోపాలు ఉండడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఖవీళ్లు ఎందుకు ఒప్పుకోవడం లేదు? ఉత్తరప్రదేశ్ లోని హాథ్రస్ జిల్లా సికంద్రారావు సమీపంలోని ముఘల్‌గఢీ గ్రామంలో భోలే బాబాకు చెందిన ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా తొక్కిసలాటలు జరగడం, ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి కాదు. 2003లో ఇండోర్ లో రామనవమి సందర్భంగా వచ్చిన భక్తులపై అక్కడి పురాతన మెట్లబావిపై అమర్చిన స్లాబ్ కూలడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో 36 మంది మృతి చెందారు. వారు ఆరాధించే రాముడు వారి ప్రాణాలను కాపాడలేదు. 2005లో మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న మాంఢర్ దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 340 మంది చనిపోయారు. 2008లో రాజస్థాన్‌లోని చాముండాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. అదే ఏడాది, హిమాచల్‌ప్రదేశ్‌లోని నైనా దేవి గుడిలో ఇలాంటి ఘటనలోనే 162 మంది చనిపోయారు. 2008 ఆగస్ట్ 3న హిమాచల్ ప్రదేశ్, బిలాస్‌పూర్ జిల్లాలోని నైనా దేవి మందిరం వద్ద ఒక పర్వతం నుంచి రాళ్లు పడుతున్నాయనే వదంతులు రావడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత, తొక్కిసలాట జరగడంతో 162 మంది చనిపోయారు. 47 మంది గాయపడ్డారు. 2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్, జోధ్‌పూర్ నగరంలోని చాముండా దేవి ఆలయంలో బాంబు పెట్టారనే వదంతులలో అక్కడికి వచ్చిన భక్తుల్లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 20 మందికి పైగా చనిపోగా, 60 మందికి పైగా గాయాల పాలయ్యారు. వీరందరూ నమ్ముకున్న ఆ అమ్మవార్లు వారిని కాపాడలేదు. 2010 మార్చి 4న ఉచితంగా పంచుతున్న ఆహారం, దుస్తులు తీసుకోవడం కోసం ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ నగరంలో ఉన్న రామ్ జానకీ మందిరానికి ప్రజలు పోటెత్తారు. స్థానిక ఆధ్యాత్మిక గురువు ఒకరు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన దుస్తులు, ఆహారం పంచుతుండగా ప్రజలు నియంత్రణ కోల్పోయి తొక్కిసలాట జరిగింది. దీంతో 63 మంది చనిపోయారు. 2011 జనవరి 14న కేరళలోని ఇడుక్కి జిల్లా పుల్మేదు సమీపంలో ఒక జీప్, శబరిమలకు వెళ్లి తిరిగొస్తున్న భక్తుల్ని ఢీకొట్టింది. ఈ ఘటన తర్వాత అక్కడ చెలరేగిన తొక్కిసలాటలో 104 మంది చనిపోయారు. 40 మందికి పైగా గాయపడ్డారు. 2011 నవంబర్ 8న హరిద్వార్‌లోని హర్ కీ పౌడీ వద్ద గంగా ఘాట్‌లో జరిగిన తొక్కిసలాటలో 20 మంది చనిపోయారు. 2012 నవంబర్ 19న ఛఠ్ పూజ సందర్భంగా పట్నాలోని గంగా తీరంలో ఉన్న అదాలత్ ఘాట్‌పై నిర్మించిన తాత్కాలిక బ్రిడ్జి కూలిపోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 20 మంది చనిపోయారు. చాలా మందికి గాయాలయ్యాయి. 2013 అక్టోబర్ 13న మధ్యప్రదేశ్‌లోని దతియా జిల్లా రత్నగిరి మందిరంలో నవరాత్రి ఉత్సవాల కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులు వెళు న్న మార్గంలోని ఒక బ్రిడ్జి కూలిపోయిందనే వదంతి వ్యాప్తి చెందడంతో అక్కడున్న భక్తులంతా భయాందోళనకు గురై పరుగులు తీశారు. దీంతో తొక్కిసలాట జరిగి 115 మంది చనిపోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. 2014 అక్టోబర్ 3న పట్నాలోని గాంధీ మైదానంలో దసరా సంబరాల్లో తొక్కిసలాట కారణంగా 32 మంది ప్రాణాలు కోల్పోగా, 26 మంది గాయాల పాలయ్యారు. 2015 జులై 14న పుష్కరాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి వద్ద గోదావరి నదికి ప్రజలు పోటెత్తారు. ఘాట్ వద్ద తొక్కిసలాట జరగడంతో 27 మంది చనిపోయారు. మరో 20 మంది గాయపడ్డారు. 2022 జనవరి 1న జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయంలో తొక్కిసలాట జరగడంతో 12 మంది చనిపోగా, చాలా మందికి గాయాలయ్యాయి. ఇదే కాకుండా 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళ సందర్భంగా తొక్కిసలాట జరగడంతో 39 మంది చనిపోయారు. 140 మంది గాయపడ్డారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో లోపాలు ఉండడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీళ్లు ఎందుకు ఒప్పుకోవడం లేదు. అసలు ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుంటున్నారా తీసుకుంటే అధికారులు ఆ ప్రదేశాలు అంతమంది పాల్గొనేందుకు అనువైనవేనా అని ఎందుకు పరిశీలించడంలేదు.

# దోపిడి ముఠా ఆట కట్టించిన శామీర్ పేట పోలీసులు

- అంతర్రాష్ట్ర ముఠా సభ్యులతో చేతులు కలిపి
- కత్తులతోపాటు వాహనాలు సైతం సిద్ధం చేసుకున్న దోపిడీ ముఠా
- దోపిడి దొంగల ముఠా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాం
- శామీర్పేట సీఐ శ్రీనాథ్






**శామీర్ పేట, (గరుడ వార్త):** అడ్డదారుల్లో అందలం ఎక్కాలనుకుంటే, అతహా పాతాళానికి పడిపోవడం తధ్యమని ఈ సంఘటన చెప్పకనే చెప్తుందని శామీర్పేట సీఐ శ్రీనాథ్ అభిప్రాయపడ్డారు. దోపిడీకై యత్నిస్తున్న దొంగల ముఠాను శామీర్ పేట పోలీసులు పసిగట్టి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శనివారం ఈ కేసుకు సంబంధించి వివరాలను శామీర్ పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ వెల్లడించారు. ధనవంతుల ఇళ్లను ఎంచుకొని సులభంగా డబ్బు సంపాదించాలనీ కలిసి కుట్ర పన్నారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన సహచరులతో కలిసి తుంకుంట మున్సిపల్ పోతాయి పల్లిలోనీ ఓ రియల్ ఎస్టేట్ నివాసంలో దోపిడీకి పాల్పడేందుకు ఆ గ్రామ పరిదిలోని విరంచి ఫార్మ కంపెనీ వద్ద దొంగలు అనుమానంగా సంచరిస్తున్నారు. ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ అధికారులు విచారించే ప్రయత్నం చేయగా ఆ దొంగలు పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకునీ విచారించగా దోపిడీకి కుట్ర పన్నుతున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో అల్వాల్ కు చెందిన చింతల రాం రెడ్డి (43), జవహర్ నగర్ కు చెందిన జేరిపోతుల భూమయ్య(48), రంగారెడ్డి జిల్లా బండ్లగుడకు చెందిన సలీం తమిని(46), కాప్రాకు చెందిన పెనుబెల్లి శ్రీనివాస్ (37) లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు కత్తులు, 3 మోటర్ సైకిళ్లు, ఒక మహేంద్ర తార్ వాహనం, సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ చెప్పారు. కాగా కేరళాకు చెందిన అశ్రాఫ్, కర్ణాటకకు చెందిన తౌసిఫ్ పాషా లు పరారీలో ఉన్నట్లు ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపారు. త్వరలోనే పరారీలో ఉన్న ఇద్దరి దొంగలను పట్టుకుంటామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసికోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కలెక్టరమ్మా.... మీ పాలన భేష్!

- మండలాలు, పల్లెల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి
- చాలా ఏళ్ల తర్వాత జిల్లాలో పాలన పరుగులు పెట్టిందని ప్రజల హర్షం







మహబూబ్ నగర్, జూలై 6: మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనదైన శైలిలో పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. నిత్యం ఊపిరి సలపని విధంగా ఉండే అధికారి కార్యక్రమాలతో బిజీగా ఉండే కలెక్టర్ ఈ క్రమంలోనే ఆకస్మిక పర్యటనలతో పాలన జోరును మరింత పెంచారు. ఇన్నాళ్లు తమను ప్రశ్నించే వారే లేరు అన్నట్లుగా.... తామేం చేసినా చెల్లుతుంది అనే విధంగా వ్యవహరించిన కొంతమంది అధికారులకు విజయేందిర బోయి పాలన గుండెల్లో దడ పుట్టిస్తోంది. మహబూబ్నగర్ జిల్లా నూతన కలెక్టర్గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి, పాలనపై అపార అనుభవం కలిగిన పాలనా దక్షురాలైన విజయందిర బోయి గత నెల 16న బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఓవైపు నిరంతరం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై సమీక్షలు నిర్వహిస్తూనే జిల్లాలోప్రభుత్వ పథకాల అమలు తీరు ఎలా ఉంది... పల్లెల్లో పారిశుధ్యం... మండలాల్లో సంక్షేమ హాస్టల్లో అలాంటి పరిస్థితులు నెలకొన్నాయి...అంగన్ వాడి కేంద్రాల పనితీరు ఏ విధంగా సాగుతోంది ఇలా అనేక అంశాలపై ఆమె క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేయడం పట్ల జిల్లా ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ తరహా ఆకస్మిక తనిఖీలు లేకపోవడం వల్ల పాలనలో నిర్లిప్తత కొనసాగింది. దీన్ని బ్రేక్ చేస్తూ జిల్లా కలెక్టర్ నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నడంతో అధికారంలో బాధ్యత మరింత పెరిగింది. గతంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో పరిస్థితులు దారుణంగా ఉండేవి. జిల్లా వ్యాప్తంగా పాలన పూర్తిగా నిర్లిప్తతో సాగిందన్న విమర్శలు ఉన్నాయి. దీని మూలంగా జవాబు దారి తనం లేకపోవడం వల్లప్రజలు తమ పనులు కాక జిల్లా కేంద్రానికి వచ్చి మొరపెట్టుకునే పరిస్థితి ఉండేది. కానీ నూతన కలెక్టర్ విజయేందిర బోయి తీసుకుంటున్న అనేక చర్యల మూలంగా సామాన్య ప్రజల సమస్యలు మండల కేంద్రాల్లోనే పరిష్కారం అవుతున్నట్లుగా క్షేత్రస్థాయి నుంచి సమాచారం వస్తోంది. జిల్లా కేంద్రానికి వెళ్లి గంటల తరబడి ఎక్కడ నిలబడి తమ సమస్యలు చెబితే పరిష్కరిస్తారో లేదో అని మొన్నటి వరకు అనుకున్న ప్రజలు ఇప్పుడు మండల కేంద్రాల్లోనే అధికారులు తమ సమస్యలను పరిష్కరిస్తున్నడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతినిత్యం ఏదో ఒక మండలాన్ని సందర్శించడంతోపాటుగా ఆ మండలాల్లో ఉన్న ముఖ్యమైన గ్రామాలలో క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకునేందుకు ఆమె ఆకస్మికంగా నేరుగా పల్లెల వైపే వెళుతున్నారు. ఈ పరిణామం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ అందుకున్న వైద్య సేవలు.... అందుబాటులో ఉన్న మందులు... ఇంకా ఏ ఏ సమస్యలు ఉన్నాయన్న విషయాలను ఆమె నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.ఇలాంటి పాలన ముందు నుంచి ఉండి ఉంటే జనం సమస్యలు చాలా వరకు గుర్తు చేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ దగ్గర తమ సమస్యలు చెప్పుకోవడానికి కలెక్టరేట్ కార్యాలయం కు వచ్చే కలెక్టర్ కలిసి వారి సమస్యలు వింటున్నారు. ఈ పరిణామం కూడా ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తిని ఇస్తోంది. ఎంతో ఆశతో సమస్యలు చెప్పుకోవడానికి గతంలో తాము వచ్చినప్పుడు గంటల తరబడి నిలబడ్డ ఫలితం ఉండేది కాదని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, అధికారుల్లో బాధ్యతను మరింతగా పెంచడానికి జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యల పట్ల జిల్లా ప్రజలు పూర్తిస్థాయిలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి - అమ్మాయిలను చదవనివ్వాలి




మద్దూర్ జులై 06:
నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ శ్రావణి, స్వప్న మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి బేటి బచావో బేటి పడావో ఏర్పడిందని తెలిపారు. ఈ రోజుల్లో అన్ని రకాలుగా బాలికలు చదువుకునే అవకాశాల్లో ఉన్నాయని, అమ్మాయిలు ఎవరు కూడా డ్రాప్ అవుట్ అవ్వకూడదని, అమ్మాయిలను చదువుకునేందుకు ఓపెన్ స్కూల్ ఎడ్యుకేషన్ , కంప్యూటర్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు. అనాధలకు, వృద్ధులకు, చిల్డ్రన్ హోమ్, ఓల్డ్ ఏజ్ హోమ్ ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, స్పెషల్ పబ్లిక్ ప్రాసుక్యూటర్ విజయ్ శ్రీధర్, ఎంపీడీవో జయరాములు, ఎమ్మార్వో మహేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు, ఎం పీ ఓ రామన్న,పంచాయతీ కార్యదర్శిలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు




మద్దూర్ జులై 06:
నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత గురించి, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ..కొత్త ఫోన్ నెంబర్లతో నీకు లోన్ ఇస్తామని మీయొక్క ఆధార్ నెంబరు మీ యొక్క పాన్ కార్డు మీ యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్లు ఓటీపీలు మెసేజ్లు ఇట్లాంటివి ఏమైనా మిమ్మల్ని ఫోన్ చేసి అడిగినప్పుడు మీరు ఏలాంటి సమాచారం ఇవ్వకండి మరియు ఓటీపీలు ఎవరికి చెప్పకండి చెప్పినట్లయితే మీ బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బు అంతా పోయే అవకాశాలు ఉన్నాయని అవగాహన కల్పించారు.ప్రభుత్వ ఇన్సూరెన్సు చేసుకున్నట్లయితే మీకు సెక్యూరిటీ ఎక్కువగా ఉండి తగిన సమయంలో మీకు తక్కువ సమయం లోనే ఎక్కువ డబ్బు వచ్చే పాలసీలు ప్రభుత్వం తీసుకొచ్చింది అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో మద్దూరు మండల ఎమ్మార్వో మహేష్ గౌడ్, ఎంపీడీవో జయ రాములు , ఎంపీ ఓ రామన్న, ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీలు, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్ శ్రీధర్ పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు,వివిద గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రోటోకాల్ పాటించాలి

### - బండ్ల లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

నర్వ జులై 6:
నర్వ మండలకేంద్రంలో జరిగే నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రాంభమైయ్యే కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి డికె అరుణమ్మ గారికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా ప్రారంబం చేయాలని అనుకుంటున్నారు సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడుతున్న మక్తల్ శాసన సభ్యులు మరియు అధికారులు ఎంపీ గారినే లెక్క చేయకుండా మా ఇష్టం వచ్చినట్లుగా చేస్తామంటే ఇకముందు కుదురదు ఇంతవరకు ఒక లెక్క ఇక ముందు ఒక లెక్క రాబోయే రోజులల్ల మక్తల్



నియోజకవర్గం లోని 7 మండలాలల్లో ప్రభుత్వ పరంగా జరిగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏ కార్యక్రమానికైనా, అది శిలా ఫలకం కావచ్చు, ప్రారంభోత్సవం కావచ్చు,సర్వసభ్య సమావేశం కావచ్చు తప్పని సరిగా శ్రీమతి అరుణమ్మ గారికి ముందస్తు సమాచారం ఇచ్చిన తరువాతనే ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే విదంగా అధికారులు చూసుకోవాలి. ఎమ్మెల్యే గారితో మాట్లాడుకొని తేదీ మరియు సమయం డిక్లెయిర్ చేసుకొని, నామ మాత్రంగా ఎంపీ గారికి చెప్తామంటే ఊరుకొనేది లేదు.అదేవిదంగా గ్రామ,మండల మరియు జిల్లా అధికారులను కోరేదేమంటే, ప్రభుత్వ కార్యక్రమాల గురించి మీరు మ్మెల్యే గారికి ఎలా సమాచారం ఇస్తున్నారో అదే సమాచారాన్ని ఎంపీ గారికి కూడా ఇవ్వాలని కోరుతూ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

# డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలి

**- నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కుంభం రామకృష్ణ గౌడ్**

(నాగర్ కర్నూల్ రూరల్:జులై 6)
డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి, 25 వేల మెగా డీఎస్సీ ని నిర్వహించాలని,డీఎస్సీ పరీక్ష లు అక్టోబర్ లో నిర్వహించాలని శనివారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ముందు డీఎస్సీ అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షల సిలబస్ పరిధి చాలా పెంచారని డీఎస్సీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ సమయం సరిపోదు అని అన్నారు.టెట్ పలితాలు జూన్ 12న విడుదల చేశారు.ఈ టెట్ పరీక్షలో అర్హత సాధించిన డీఎస్సీ అభ్యర్థులకు డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి సమయం కేవలం 25 రోజులు మాత్రమే ఉన్నది ఈ 25 రోజులలో డీఎస్సీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియక మానసికంగా ఆవేదనకు గురవుతున్నారు.టెట్ పరీక్షలలో అర్హత సాధించిన డీఎస్సీ అభ్యర్థులకు కనీసం మూడు నెలల సమయం ఇవ్వకుండా ప్రభుత్వం జూలై 18 న డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం అని చెప్పడం డీఎస్సీ అభ్యర్థులకు చాలా బాధాకరం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు ఎంతో శ్రమించారని,కానీ నిరుద్యోగుల సమస్యను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వం కి పడుతుందని ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి డీఎస్సీ పరీక్షలను అక్టోబర్ లో నిర్వహించాలి లేకుంటే నిరుద్యోగుల ఉద్యమం ఉధృతం చేస్తామని రామకృష్ణ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త సంజయ్ ,ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్,కోశాధికారి వడ్డేమాన్ శ్రీకాంత్, ప్రతాప్ రెడ్డి, కరుణాకర్, నరేందర్, శిరీష, అనిత, మానస, ఉస్మాన్, సురేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# డా.,బాబు జగ్జీవన్ రామ్36వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బాబు జగ్జీవన్ రామ్ సంఘం



మక్తల్ జులై 6 :
భారత పార్లమెంటరీ నేత భారత ఉపప్రధానిగా సేవలందించి జాతి ప్రయోజనాలు కార్మిక వర్గ ప్రయోజనాలు నెరవేర్చినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక నారాయణపేట క్రాస్ నందు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ గారు ఆయన ఫోటో కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ గౌడ్ గారు బాబు జగ్జీవన్ రామ్ ఫోటో కు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగించారు.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆలోచన విధానంతో రాజకీయ చైతన్యం కలిగిన ప్రతి ఒక్కరు జాతి ప్రయోజనాలకు కృషి చేయాలని ఆకాంక్షించారు.వర్ధంతి కార్యక్రమాలు పాల్గొన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు గారు బాబు జగ్జీవన్ రామ్ అసాధారణమైన పార్లమెంటరీ నేత అని ఈ చౌరస్తాలో బాబు జగ్జీవన్ విగ్రహం చారిత్రక సందర్భంలో నిర్మాణమైందని త్వరలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే ఏర్పాటు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.ఈ వర్ధంతి కార్యక్రమం లో శ్రీ సాయి రియలేస్టేట్ వ్యాపారి నీలప్ప ముదిరాజ్ గారు అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె.నర్సిములు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య,సభ్యులు చెన్నకేశవులు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ప్రజా పక్షం విలేకరి ఆచప్ప,జుట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి ఏలిగాండ్ల బాలప్ప,%దీ=ా% పార్టీ యూత్ నాయకులు చందపూర్ అశోక్,జుట్ల సాగర్,కేషవనగర్ బీజేపీ నాయకులు జుట్ల శ్రీనివాస్,బాబు,తదితరులు హాజరు అయ్యి ఘన నివాళులు అర్పించారు.

# ప్రకృతి నిలయంగా సోమశిల అడవుల అందాలు

**- ఈకో పార్కు వద్ద సెల్ఫీలు దిగుతున్న పర్యాటకులు**

(కొల్లాపూర్:జులై 6)కొల్లాపూర్ మండల కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న సోమశిల నల్లమల్ల అందాలు, వర్షం పడడంతో అడవులన్నీ పచ్చటి ప్రకృతి అందాలతో తిలకిస్తున్నాయి,ప్రతి శని, ఆదివారాల్లో ప్రకృతి ప్రేమికులతో కిటకిట లాడుతున్నాయి,సమీప గ్రామాలతో పాటు మహబూబ్నగర్, హైదరాబాద్, పట్టణాలతో పాటు , ఇతర రాష్ట్రాల నుండి టూరిస్టులు సోమశిల నల్లమల్ల అందాలను తిలకించేందుకు బారులు తీరుతున్నారు, పర్యాటకుల రుచులకు అనుగుణంగా సమీపంలోని కృష్ణా నదిలో మత్స్యకారులు చేపల వేట కొనసాగించి వారికి రకరకాల వంటలతో రుచికరమైన వంటకాలను వండి పెట్టడంతో ఆహా ఏమి రుచి అంటూ టూరిస్ట్ పర్యాటకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తు,తమ సమీప బంధువులకు సైతం ఇక్కడి అందాలతో పాటు వివిధ రకాల అనుభూతులను తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్త పరిచారు. అంతేకాక పచ్చటి ప్రకృతి పట్ల సెల్ఫీలు దిగుతూ తమ అనుభూతిని సెల్లు కెమెరాలలో క్రమబద్ధించుకోవడం మెట్రో పత్రిక రిపోర్టర్ తమ కెమెరా ద్వారా చిత్రీకరించారు.అంతేకాక సదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా బస చేసేందుకు గత ప్రభుత్వ పాలన లో కాటేజీలను ఏర్పాటు చేయడమే కాక,సప్త నదుల సంఘమమైన కృష్ణా నది అడవి ప్రాంతాలతో పాటు పురాతనమైన సంగమేశ్వర ఆలయాన్ని తిలకించేందుకు , పర్యాటకశాఖ ఆధ్వర్యంలో లాంచ్ ను ఏర్పాటు చేయడం పట్ల పర్యాటకులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వచ్చే పర్యాటకులకు ఫారెస్ట్ అధికారులు,ఈకో పార్కును సుందర వందనంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నడం విశేషం.






# అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక

**- ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో అభివృద్ధిలో ముందుకు పోతాను**



అచ్చంపేట
అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. శనివారంఎన్నికల అధికారిగా ఆర్డిఓ మాధవి, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ ఇతర అధికారుల ఆధ్వర్యంలో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గార్లపాటి శ్రీనివాసులుకు మద్దతుగా ఎమ్మెల్యేతో సహ16 మంది కౌన్సిలర్లు చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదు మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికకు గైర్హాజ





రయ్యారు.చైర్మన్ గా పదవికి ప్రమాణ స్వీకారం చేసిన గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డిలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అభినందించారు. మున్సిపల్ చైర్మన్ గా కావడానికి దోహదపడిన మునిసిపల్ కౌన్సిలర్లకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నూతన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ చైర్మన్ గా అవకాశం కల్పించిన మీ అందరికీ రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో అందరి సహకారంతో సమన్వయంతో ముందుకు పోతానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో పట్టణ అభివృద్ధిలో ముందుకు పోతానని చెప్పారు. నూతన చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కు పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలు కుల సంఘాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# మహబూబ్ నగర్ -చించో NH 167N పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- భూ సేకరణ పెండింగ్ త్వరగా పూర్తి చేయాలి**

మహబూబ్ నగర్ : చించోలి నేషనల్ హైవే 167%చీ% పనులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శని వారం పరిశీలించారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ నుండి వికారాబాద్ జిల్లా దుగ్యాల గేట్ వరకు 60 కి.మీ మేర ప్యాకేజీ 1పనులలో 40కి.మీ మేర పనులు పూర్తి చేశారు. జిల్లాలో
భూత్పూర్ నుండి మొదలైన పనులు జిల్లాలో గండేడ్ మండలం జానం పల్లి వరకు 47 కి.మీ జిల్లాలో పనులు జరుగుతున్నవి. జిల్లా కలెక్టర్ జిల్లాలో భూత్పూర్ లో ప్రారంభం నుండి హన్వాడ వరకు పనులు పరిశీలించి పెండింగ్ భూసేకరణ పనులపై చర్చించారు.భూత్పూర్ సమీపంలో ఉన్న సాగు నీటి చెరువు నేషనల్ హైవే నిర్మాణం లో చెరువు కట్ట దెబ్బ తినకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం కు అంచనాలు రూపొందించి సమర్పించాలని సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ పట్టణం లో నెక్సస్ షో రూం నుండి మహబూబ్ నగర్ చించోలి బై పాస్ అలైన్మెంట్ పాలమూరు యూనివర్సిటీ,వెటర్నరీ కాలేజి,డంపింగ్ యార్డ్ , చిన్నదార్ పల్లి గోదాం , హన్వాడ వరకు కలెక్టర్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ తరలింపు పై అధికారులతో చర్చించి త్వరగా వేరే ప్రాంతానికి తరలింపు చేయాలని మున్సిపల్ అధికారులను ఆమె ఆదేశించిచారు. చిన్నదార్ పల్లి వద్ద అటవీ భూములకు సంబంధించి అటవీ శాఖ అనుమతుల కోసం పంపించినట్లు,త్వరగా అనుమతుల కోసం ఉన్నతాధికారులతో చర్చించి క్లియర్ చేయాలని సూచించారు.పెండింగ్ భూసేకరణ పూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.కలెక్టర్ వెంట నేషనల్ హైవే ఈ. ఈ. ఐ.రమేష్,డి. ఈ. ఈ ఎన్.రమేష్ బాబు,ప్రాజెక్ట్ ఇన్చార్జి,సిబ్బంది తదితరులు ఉన్నారు.





# కుక్కలకు టికాలు వేసినా వెటర్నరీ డాక్టర్ విశాల

మద్దూర్ జులై 06): నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు వెటర్నరీ డాక్టర్ విశాల టీకాలు వేశారు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ జునోసిస్ రోజును పురస్కరించుకొని మండలంలోని గ్రామ ప్రజలకు వారి యొక్క పెంపుడు కుక్కలకు,పిల్లులకు ఉచితంగా తిక్కల పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 23 కుక్కలకు,8 పిల్లులకు పిచ్చి రోగం రాకుండా టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జునాసిస్ వ్యాధుల గురించి, కుక్కల నుంచి, పిల్లుల నుంచి మనుషులకు ఎలా వ్యాధి సంక్రమిస్తుందో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశాల, వి ఏ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టీకాల అవిష్కరణకు ఆద్యుడు...!

టీకాల ఆవిష్కారానికి ఆద్యుడు లూయీ పాశ్చర్. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. లూయీ పాశ్చర్ తయారు చేసిన ఏంటి రేబీస్ వాక్సిన్ని మొట్టమొదటి సారిగా 1885 జూలై 6న వాడారు. ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు.

పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822– సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు.

పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు.

రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు.కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు.

ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం.

# బ్రెజిల్ మాజీ అధ్యక్షుడిపై మనీలాండరింగ్ ఆరోపణలు



బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోపై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. సౌదీ అరేబియా ప్రభుత్వం ఇచ్చిన విలాసవంతమైన వస్తువులతో సహా, దేశాధినేతగా ఉన్నప్పుడు అందుకున్న నగలను దుర్వినియోగం చేశారని బ్రెజిల్ ఫెడరల్ పోలీసులు ఆరోపించారు. పోలీసులు అధికారికంగా బోల్సోనారోపై నేరం మోపడం ఇది రెండోసారి. అంతకముందు ఆయన తన కొవిడ్–19 వ్యాక్సినేషన్ సర్టిఫికేట్ను తప్పుదారి పట్టించడానికి పబ్లిక్ హెల్త్ రికార్డ్లను మార్చమని ఒక సహాయకుడిని ఆదేశించారని పోలీసులు ఆరోపణలు మోపారు. 2019–2022 వరకు బోల్సోనారో


అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 2019లో సౌదీ అరేబియా ప్రభుత్వం బోల్సోనారో, ఆయన భార్య మిచెల్ బోల్సోనారోకు డైమండ్ నెక్లెస్, ఉంగరం, గడియారం, చెవిపోగులు బహుమతిగా ఇచ్చారు. వీటి విలువ దాదాపు 3 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. అయితే బోల్సోనారో ఆదేశాల ప్రకారం, ఆయన సహాయకులలో ఒకరైన మౌరో సిడ్ జూన్ 2022లో రోలెక్స్ వాచ్, పటెక్ ఫిలిప్ వాచ్ను అమెరికాలోని ఒక దుకాణంలో %ఖూణ% 68,000కి, ఇంకా కొన్ని నగలను విక్రయించారు.

## క్షమించండి.. ఓటమికి నాదే బాధ్యత



బ్రిటన్లో సార్వత్రిక ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ, లేబర్ పార్టీ 359 సీట్లు గెలుచుకోగా, ప్రధాన మంత్రి రిషి సునక్ కన్జర్వేటివ్ పార్టీ కేవలం ఎనభై మాత్రమే సాధించింది. ఈ నేపథ్యంలో 14 సంవత్సరాల కన్జర్వేటివ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి ముగింపు పలికి, కైర్ స్టార్మర్ తదుపరి బ్రిటన్ ప్రధాని కానున్నారు. ఇదిలా ఉంటే ప్రధాన మంత్రి రిషి సునక్ ఎన్నికలలో ఓటమిని అంగీకరించారు. తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, క్షమించండి, ఓటమికి బాధ్యత వహిస్తున్నా అని అన్నారు.

## తొక్కిసలాట కేసులో ఆరుగురు అరెస్టు



**లక్నో :** హత్రాస్ తొక్కిసలాట కేసులో ఆరుగురుని అరెస్టు చేశారు. వీరంతా భోలే బాబా సేవాదార్లుగా పనిచేసినవారే. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్పై రూ.లక్ష రివార్డు ప్రకటించారు.

అలాగే భోలే బాబా నేర చరిత్రపై కూడా విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. హత్రాస్కు సమీపంలోని ఫుల్రారు గ్రామంలో మంగళవారం జరిగిన తొక్కిసలాటలో 121 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట కేసు విచారణ వివరాలను గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అలీగఢ్ ఐజి శలభ్ మథూర్ వెల్లడించారు. భోలే బాబా నేర చరిత్రపై కూడా విచారణ చేస్తున్నామని, మంగళవారం జరిగిన కార్యక్రమానికి భోలే బాబా పేరుతో అనుమతి తీసుకోలేదని కూడా వెల్లడించారు.

'ఈ ఘటనతో సంబంధం ఉన్న నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలను అరెస్టు చేశాం. వీరంతా కూడా నిర్వహణ కమిటీ సభ్యులు, సేవాదార్లుగా పనిచేస్తున్నవారు' అని ఐజి తెలిపారు. వీరంతా కూడా తొక్కిసలాట జరిగిన తరువాత సంఘటనా స్థలం నుంచి పారిపోయినట్లు చెప్పారు. పరారీలో ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్ గురించి సమాచారం ఇస్తే రూ.లక్ష రివార్డు ప్రకటించినట్లు తెలిపారు. అలాగే అతనిపై త్వరలో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్య సేవాదర్గా పేర్కొంటూ ప్రకాశ్ మధుకర్, ఇతర నిర్వహకులపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 105, 110, సెక్షన్ 126(2), సెక్షన్ 223 , సెక్షన్ 238 కింద కేసు నమోదు చేశారు.

# లేబర్ పార్టీ రికార్డు విజయం




**బ్రిటన్ :** రికార్డు స్థాయిలో లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. గురువారం జరిగిన సాధారణ ఎన్నికల లెక్కింపు నేడు ప్రారంభమైంది.

ప్రస్తుత ఫలితాల ప్రకారం మెజారిటీకి కావాల్సిన 326 మార్కును లేబర్ పార్టీ అధిగమించింది. 410 సీట్లతో రికార్డు విజయం నమోదు చేసుకుంది. కన్జర్వేటివ్ పార్టీకి 118తో ఘోర పరాజయం ఖాయమైంది. ఫలితాలు చివరి దశకు చేరుకున్నాయి. మొదటి నుండి లేబర్ పార్టీ భారీ మెజారిటీతో ముందంజలో దూసుకుపోతుంది. 1997లో టోనీ బ్లెయిర్ తర్వాత లేబర్ పార్టీ ఘన విజయం సాధించనుంది. స్థిరమైన మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పార్టీ విజయం సాధించనుంది. 650 సీట్లలో లేబర్ 410 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసిన ఎగ్జిట్ పోల్స్ కు అనుగుణంగా ఫలితాలు ఉన్నాయని ఎన్నికల నిపుణులు తెలిపారు. కైర్ స్టార్మర్ విజయంపై ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ స్పందించారు. 'నా స్నేహితుడికి అభినందనలు' అంటూ ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. "నా స్నేహితుడు మరియు యుకె కొత్త ప్రధానమంత్రికి అభినందనలు. కైర్ స్టార్మర్ ది అద్భుతమైన విజయం. వారితో నిర్మాణాత్మకంగా పనిచేయాలని నేను ఎదురుచూస్తున్నాను." అంటూ పేర్కొన్నారు. కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో లేబర్ పార్టీ విజయంపై స్పందించారు. ఈ మేరకు ఎక్స్ లో కైర్ స్టార్మర్ కు అభినందనలు తెలుపుతూ పోస్టు చేశారు. ' చారిత్రాత్మక విజయం సాధించిన కైర్ స్టార్మర్ కు అభినందనలు. అట్లాంటిక్కు ఇరువైపులా ఉన్న ప్రజలకు మరింత ప్రగతిశీలమైన, న్యాయమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేయాలి.' అంటూ పోస్టు చేశారు.

## లైంగిక వేధింపులు గవర్నర్ అధికారిక విధిలో భాగమా...?



**న్యూఢిల్లీ :** రాజ్యాంగ పదవి అయినందున గవర్నరుపై పదవిలో ఉండగా న్యాయస్థానాల్లో విచారణ జరపరాదనే ఇమ్యూనిటీ కల్పిస్తున్న కారణంగా తన లాంటి బాధితులకు న్యాయం దూరమైపోతోందని పశ్చిమ బెంగాల్కు చెందిన ఒక మహిళ సుప్రీంకోర్టులో పేర్కొంది. లైంగిక వేధింపులు గవర్నరు అధికారిక విధిలో ఏమైనా భాగంగా ఉందా లేదా అనేది తేల్చాలని ఆమె కోర్టులో తీవ్రమైన మనోవేదనతో అర్థించారు. సదరు మహిళ ఇటీవల పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి ఆనంద్ బోస్పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. రాజ్భవన్లో మహిళా ఉద్యోగిగా ఉన్న ఆమె.. తన కేసులో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 32 ప్రకారం ఈ కేసులో న్యాయస్థానం తన అసాధారణ అధికార పరిధిని అమలు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. రాజ్యాంగం గవర్నర్కు రాజ్యాంగపరమైన మినహాయింపు ఉన్నందున ఎటువంటి పరిష్కారం లేకుండా పోవటంతో తాను తన పిటిషన్ను దాఖలు చేసినట్టు పేర్కొన్నారు. అటువంటి మినహాయింపు(ఇమ్యూనిటీ) సంపూర్ణంగా ఉండదని చెప్పటం, గవర్నర్ కార్యాలయం అనుభవిస్తున్న ఈ ఇమ్యూనిటీ మేరకు మార్గదర్శకాలు,

అర్హతలను రూపొందించాలని కూడా సదరు మహిళ అత్యున్నత న్యాయస్థానాన్ని విన్నవించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361(2) ప్రకారం.. రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్పై వారి పదవీ కాలంలో ఏ కోర్టులోనైనా క్రిమినల్ ప్రొసీడింగ్స్ అమలవ్వవు. లైంగిక వేధింపులు గవర్నర్ అధికారిక విధిలో భాగమా అన్నది సుప్రీంకోర్టు నిర్ణయించాలని ఆమె కోరారు. బాధితురాలి ఆరోపణల ప్రకారం.. కేవలం లైంగిక వేధింపులకు పాల్పడటం కోసం.. మెరుగైన ఉద్యోగం ఇప్పిస్తాననే నెపంతో ఏప్రిల్ 24, మే 2 తేదీల్లో గవర్నర్ ఆమెను రాజ్భవన్ ఆవరణలోకి పిలిచారు. గవర్నర్ ఓఎస్డీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, కలకత్తా హైకోర్టు మే నెలలో విచారణను నిలిపివేసింది. గవర్నర్పై ఆరోపించిన లైంగిక వేధింపుల ఫిర్యాదును దాఖలు చేయకుండా ఓఎస్డీ నియంత్రిస్తున్నారనీ, బాధితురాలిని ఒత్తిడి చేశారని ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు.

అటువంటి మినహాయింపు(ఇమ్యూనిటీ) సంపూర్ణంగా ఉండదని చెప్పటం, గవర్నర్ కార్యాలయం అనుభవిస్తున్న ఈ ఇమ్యూనిటీ మేరకు మార్గదర్శకాలు, అర్హతలను రూపొందించాలని కూడా సదరు మహిళ అత్యున్నత న్యాయస్థానాన్ని విన్నవించారు.

# అసత్యాలు వల్లె వేసిన మోడీపై చర్యలు తీసుకోండి



నిండుసభలో వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు, అసత్యాలు వల్లె వేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్ లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురవారం ఆయన లేఖ రాశారు. సభ నిబంధనావళిలోని రూల్ నంబర్ 115(1) ప్రకారం మోడీ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చకు సమధానమిస్తూ మోడీ చేసిన ప్రసంగం అసాంతం సత్యదూరపు ప్రకటనలతో నిండిందని మాణిక్యం ఠాగూర్ విమర్శించారు. ఒంటరిగా పోటీ చేసిన 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్కు ఓట్ల శాతం తగ్గిందని ప్రధాని చెప్పారని, కానీ అందులో వాస్తవం లేదన్నారు. 'మోడీ ప్రకటన పూర్తిగా సత్యదూరమైనది. హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్కు ఓట్ల శాతం పెరిగింది' అని ఠాగూర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సైన్యానికి బుల్లెట్ప్రూఫ్ జాకెట్స్ ఇవ్వలేదంటూ మోడీ మరో అసత్యాన్ని వల్లె వేశారని, కాంగ్రెస్ హయాంలో ముంబయి దాడుల సమయంలో పోలీసులు కూడా బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను ధరించారని ఠాగూర్ గుర్తు చేశారు. సైన్యానికి యుద్ధవిమానాలు కూడా ఇవ్వలేదంటూ గత కాంగ్రెస్ పాలనపై మోడీ చేసిన ఆరోపణలు కూడా అసత్యాలేని తెలిపారు.

# ఈ జ్యూస్ తరుచు తాగారో ఇక రోగాలు రమ్మన్న రావంతే....!



ఇండియన్ గూస్బెర్రీ అని కూడా పిలువబడే ఆమ్ల లేదా ఉసిరికాయ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం ఆయుర్వేద వైద్యంలో శతాబ్దాలుగా ఉపయోగించబడుతున్న ఒక సూపర్ ఫ్రూట్. ఉసిరికాయ తినడానికి అత్యంత ప్రాచుర్యం పొందింది. కేవలం వీటిని తినడమే కాకుండా ఉసిరి జ్యూస్ తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మరి ఎలాంటి ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చో ఒకసారి చూస్తే..

నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి కలిగి ఉన్న ఉసిరి విటమిన్ సి గొప్ప వనరులలో ఒకటి. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి అలాగే దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడుతుంది.

ఉసిరి రసం తాగడం వల్ల మీ రోజువారీ విటమిన్ సి తీసుకోవడం ద్వారా మిమల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఉసిరి రసం జీర్ణ ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది జీర్ణ ఎంజైమ్లను ప్రేరేపించడానికి, ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహించడానికి అలాగే జీర్ణక్రియలో సహాయపడుతుంది. భోజనానికి ముందు ఒక గ్లాసు ఆమ్లా రసం తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే ఉబ్బరం నివారించవచ్చు. ఇంకా మలబద్ధకం నుండి ఉపశమనం పొందవచ్చు.

యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఉసిరి అనేక జుట్టు, చర్మ సంరక్షణ ఉత్పత్తులలో ఒక ప్రసిద్ధ పదార్థం. ఆమ్లా రసం తాగడం వల్ల జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడానికి ఇంకా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇది మొటిమలు, మచ్చలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. అంతేకాకుండా మీకు ప్రకాశవంతమైన ఛాయను ఇస్తుంది.

డయాబెటిస్ ఉన్నవారికి ఉసిరి రసం ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే., ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఆమ్లా రసంలో అధిక ఫైబర్ కంటెంట్ రక్తప్రవాహంలో చక్కెర శోషణను మందగించడానికి సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలలో అకస్మాత్తుగా వచ్చే చిక్కులను నివారిస్తుంది. ఉసిరి రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల డయాబెటిస్ ను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

## బరువు తగ్గాలను కుంటున్నారా....?



అధిక బరువు చాలామంది మహిళల్లో ఆందోళనకు గురిచేస్తోంది. ఉబకాయం వల్ల ఇంటి, ఆఫీసు పనులు సరిగా చేసుకోలేకపోతున్నారు. కొందరిది కూర్చుంటే లేవలేని పరిస్థితి. మరికొందరు అడుగుతీసి అడుగు వేయలేకపోతున్నారు. బరువు తగ్గాలంటే పండ్లు, కూరగాయలు, బాదంపప్పు వంటి ఆహారాలతో సహా సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఎక్సర్సైజ్ చేయడం, జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా కూడా కొవ్వును శాశ్వతంగా తగ్గించుకోవచ్చు. శరీరం చక్కగా పని చేయడానికి, బరువు తగ్గడానికి హైడ్రేటెడ్గా ఉండాలి. వాటర్ తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల ఎక్కువగా తినలేరు. నీటి శాతం ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి. హెర్బల్ టీలు తాగాలి. వారానికి కనీసం 150 నిమిషాలు మోడరేట్ ఇంటెన్సిటీ ఎక్సర్సైజ్ చేయాలి. 75 నిమిషాలు హై ఇంటెన్సిటీ ఎక్సర్సైజ్ తప్పనిసరి. నడక, పరిగెత్తడం, ఈత, సైక్లింగ్, డ్యాన్స్ వంటివి కార్డియో వ్యాయామానికి కొన్ని ఉదాహరణలు. వ్యాయామం చేయడం, బరువులు ఎత్తడం, ఇతర ఎక్సర్సైజ్లు చేస్తే మజిల్స్, మెటబాలిజం పెరిగి, శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. బరువు తగ్గడానికి, బాడీలో ఫ్యాట్ కరగడానికి ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి. బాదం, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటివి డైట్లో చేర్చుకోవాలి.

ఫైబర్ ఫుడ్స్ ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచుతాయి. డైజెషన్కు కూడా మంచివి. ఆకలితో ఉన్నప్పుడు జంక్ ఫుడ్ కాకుండా బాదంపప్పు వంటి నట్స్ తినాలి. దీంతో ఆకలి, కేలరీల ఇన్టేక్ తగ్గుతుంది. దీనివల్ల శరీర కొవ్వును వదిలించుకోవడం ఈజీ అవుతుంది. మైండ్ఫుల్ ఈటింగ్ అంటే తినడం, తాగడంపై పూర్తిగా దృష్టి పెట్టడం. భోజనాన్ని మరింత ఎంజాయ్ చేయవచ్చు. దీర్ఘకాలిక ఒత్తిడి బరువు పెరగడానికి కారణమవుతుంది. బరువు తగ్గడం కష్టతరం చేస్తుంది. ఒత్తిడిని బాగా మేనేజ్ చేసుకుంటే శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయి. ధ్యానం, యోగా లేదా డీప్ బ్రీతింగ్ ఎక్సర్సైజ్లు చేయాలి. ఈ నియమాలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

## పీరియడ్స్ సమయంలో ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారా..!



ప్రతి మహిళా ఎదుర్కొనే సమస్యల్లో పీరియడ్స్ అనేది కామన్ ప్రాబ్లమ్. ప్రతి నెల ఆడపిల్లలు ఈ సమస్యను ఫేస్ చేస్తుంటారు. అయితే ఈ నెలసరి సమయంలో మహిళలు అనేక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారు.

ప్రతి నెల 28 రోజులకు నెలసరి కావడం అనేది సహజం. అయితే కొంత మందికి నెల రోజులు లేటుగా కావడం లేదా 15 రోజలకే పీరియడ్స్ రావడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఇంకొంత మందికి అధిక రక్త స్రావం, తేలికపాటి బ్లీడింగ్ కావడం లాంటి సమస్యలు కూడా వస్తాయి. అయితే వీటి వలన మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాగా, నెలసరి సమయంలో ఇలాంటి లక్షణాలు గనుక కనిపిస్తే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇప్పు ఆ సమస్యలు ఏంటో తెలుసుకుందాం. 1.పీరియడ్స్ నొప్పి : కొంత మందికి నెలసరి సమయంలో కడుపు నొప్పి,నడుము నొప్పి రావడం అనేది కామన్. అయితే ఇది ఎప్పుడూ లేకుండా, సడెన్గా స్టమక్ పేయిన్ అతిగా రావడం లేదా బ్యాక్ పెయిన్ రావడం గనక జరిగితే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలంట.

2. అధిక రక్తస్రావం : ఎప్పుడూ లేని విధంగా పీరియడ్స్ సమయంలో అధికంగా బ్లీడింగ్ అయితే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి. ఒక రోజులో కనీసం నాలుగు ప్యాడ్స్ మార్చుకుంటున్నారు అంటే అది అధిక రక్తస్రావం అని గుర్తించి వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేకపోతే అలసట, నీరసం లాంటి సమస్యలు వస్తాయి. 3. అనుకోకుండా నెలసరి : కొంత మందికి పీరియడ్స్ అయిపోయినా, మధ్య మధ్యలో బ్లీడింగ్ అవుతుంటుంది. ఇలా సమస్య ఎదురైనా వైద్యుడిని సంప్రదించాలంట. 4. మైగ్రేన్ : పీరియడ్స్ అయిపోయిన తర్వాత, పీరియడ్స్కు ముందు అధికంగా మైగ్రేన్ తలనొప్పి వస్తే వైద్యుడిని సంప్రదించి, సలహా తీసుకోవాలంట. 5. బ్లీడింగ్ కాకపోవడం : కొందరికి మెన్సెస్ వచ్చిన తర్వాత రెండో రోజు నుంచి రక్తస్రావం అనేది కాదు. అయితే ఇది కూడా సమస్యనే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇటువంటి పరిస్థితి ఎదురైనా వైద్యుడిని సంప్రదించాలంట.

## రోగనిరోధక శక్తిని కాపాడుకోవాలా.....

ప్రస్తుతం వర్షాకాలం సమయంలో తలెత్తే సాధారణ అనారోగ్యాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. రోగనిరోధక శక్తిని పెంచుకొనే ఉత్తమ మార్గాలలో ఒకటి మీ దినచర్యలో హెల్తీ డ్రింక్స్ చేర్చడం. ఈ హెల్తీ డ్రింక్స్ రుచికరమైనవి మాత్రమే కాదు, మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడే అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఇక వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి మీకు సహాయపడే కొన్ని ఉత్తమ హెల్తీ డ్రింక్స్ ను చూద్దాము.

గ్రీన్ టీ: గ్రీన్ టీ రోగనిరోధక శక్తిని పెంచడంతో సహా అనేక ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉంటుంది. అలాగే ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. గ్రీన్ టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం తోపాటు శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వర్షాకాలంలో వేడి కప్పు గ్రీన్ టీని ఆస్వాదించడం మీ మొత్తం ఆరోగ్యానికి ఓదార్పునిస్తుంది. అలాగే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.


పసుపు పాలు: పసుపు అనేది శోథ నిరోధక, క్రిమినాశక లక్షణాలతో కూడిన శక్తివంతమైన మసాలా. వెచ్చని పాలలో పసుపును కలపడం వల్ల ఉపశమనం కలిగించే, రోగనిరోధక శక్తిని పెంచే హెల్తీ డ్రింక్ ను సృష్టిస్తుంది. పసుపు పాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. జీర్ణక్రియకు సహాయపడతాయి. అలాగే ఆరోగ్యం మొత్తం శ్రేయస్సును



ప్రోత్సహిస్తాయి. పసుపు పాలకు చిటికెడు నల్ల మిరియాలు జోడించడం వల్ల దాని ప్రయోజనాలను మరింత పెంచుతుంది.

ఆమ్లా జ్యూస్: ఇండియన్ గూస్బెర్రీ అని కూడా పిలువబడే ఆమ్లా (ఉసిరి) లో విటమిన్ %జ% పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి చాలా అవసరం. ఆమ్లా రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, అలాగే ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షించడానికి ఎంతగానో సహాయపడుతుంది. ఆమ్లా రసం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లం, నిమ్మ, తేనె టీ: అల్లం, నిమ్మ, తేనె అన్నీ రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఉపశమనం కలిగించే టీలో వీటిని కలపడం వర్షాకాలంలో జలుబు, ఫ్లూతో పోరాడటానికి సహాయపడుతుంది.

## మొటిమలతో ఇబ్బందిపడుతున్నారా!




ముఖం మీద మొటిమలు, మచ్చలు ఏర్పడితే ఎవరికి ఇష్టం ఉంటుంది. కానీ చాలా మంది ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు మొటిమల కారణంగా ఆత్మవిశ్వాసం కోల్పోవాల్సి వస్తుంది.ముఖంపై మొటిమలు రావడం సహజమే అయినా వీటి వల్ల ముఖ సౌందర్యం పాడవుతుంది.

చాలా సార్లు, ప్రజలు వీటితో ఇబ్బంది పడతారు. వీటిని తొలగించుకోవడానికి మెడిసిన్ కూడా వాడతారు. అయితే సమతుల్య ఆహారం తీసుకోవడం, పుష్కలంగా నీరు త్రాగడం ద్వారా మొటిమలను నివారించవచ్చని మీకు తెలుసా?. సాధారణంగా మొటిమలు హార్మోన్ల హెచ్చుతగ్గుల వల్ల, చర్మంలో అధిక నూనె ఉత్పత్తి వల్ల, చర్మంపై బ్యాక్టీరియా పెరుగుదల వల్ల వస్తాయి. హార్మోన్ల అసమతుల్యత ప్రధానంగా కౌమారదశ, ఋతుస్రావం, గర్భం లేదా ఒత్తిడి కారణంగా సంభవించవచ్చు. ఇది కాకుండా, కొన్ని మందులు, జన్యువులు, సరైన ఆహారం, చర్మ సంరక్షణ తీసుకోకపోవడం వంటి జీవనశైలి కారకాలు కారణం కావచ్చు. మొటిమలను వదిలించుకోవడానికి ఇక్కడ మేము మీకు కొన్ని ఇంటి నివారణలను చెబుతున్నాము, వాటి సహాయంతో మీరు వాటిని నివారించవచ్చు.

శరీరంలోని వ్యర్థమైన విషతుల్య పదార్థాలు సులువుగా బయటికి వెళ్లిపోయేలా నీరు ఎక్కువగా తీసుకోవాలి. మీ శరీరం డిటాక్స్ అయ్యేలా నీరు ఎక్కువగా తాగాలి. నీరు శరీరంలోని విషపూరిత మూలకాలను తొలగిస్తుంది. ఇది మీ శరీరంతో పాటు చర్మాన్ని ఆరోగ్యవంతంగా చేస్తుంది. ముఖ మొటిమలను వదిలించుకోవడానికి, ప్రతిరోజూ 8–10 గ్లాసుల నీరు త్రాగటం అలవాటు చేసుకోండి. ఆకుపచ్చని ఆకుకూరల్లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ ఉంటాయి. ఇవి శరీరాన్ని లోపల నుండి పోషణ చేస్తాయి. ఇది మీ చర్మాన్ని యవ్వనంగా, శుభ్రంగా ఉంచుతుంది. కాబట్టి మీ రోజువారీ ఆహారంలో బచ్చలికూర, మెంతులు, కాలే, బ్రోకలీ, దోసకాయ, చిలగడదుంప, క్యారెట్, క్యాప్సికమ్ వంటి కూరగాయలను చేర్చండి. సీజనల్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇది మీ శరీరానికి కూడా చాలా మేలు చేస్తుంది. ప్రతి సీజన్లో పండ్లను తీసుకోవడం మీ శరీరానికి అలాగే చర్మానికి చాలా ముఖ్యం. ఇది మిమ్మల్ని లోపలి నుండి అందంగా చేస్తుంది. రోజూ గ్రీన్ టీ, హెర్బల్ టీ తాగడం వల్ల మొటిమల నుండి ఉపశమనం లభిస్తుంది, ఎందుకంటే ఇది మొటిమలను నియంత్రించడంలో చాలా ప్రభావవంతమైన లక్షణాలను కలిగి ఉంటుంది.

## ఎముకలు బలంగా ఉండాలంటే...

శరీరం మొత్తం ఎముకలపై ఆధారపడివుంటుంది. మనిషి చురుగ్గా ఉన్నాడంటే.. తేలికగా కదులుతున్నాడంటే అందుకు ఎముకల బలంగా ఉండాలి. వయసు పైబడిన కొద్దీ ఎముకల్లో బలం తగ్గతూ వస్తుంది. ముఖ్యంగా మహిళలలో ఎముకల అరుగుదళ ఎక్కువగా ఉంటుంది. ఎముక గట్టిగా ఉండాలంటే ఏ ఆహార పదార్థాలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ఎముకలు బలహీనపడితే విరిగిపోతాయి. వీటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే కింద తెలిపిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తినాలి. నువ్వులలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ కె పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు కర్రీలో నువ్వులను వేసుకుని తినొచ్చు. అయితే ఎక్కువగా నువ్వులు తింటే వేడి చేసే అవకాశం ఉంటుంది. సోయాబీన్ లో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉండటానికి మీరు తరచూ సోయాబీన్ ను ఆహారంగా తీసుకోవాలి. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన మహిళలు తమ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే పైన చెప్పిన ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది. బచ్చలికూర, ఆవాలు, మెంతులు వంటి ఆకుపచ్చ కూరగాయల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది.



# నిఖిల్ కోసం అంతా బడ్జెట్..చరణ్ పెద్ద రిస్క్ చేస్తున్నాడా?

టాలీవుడ్ యువ నటుడు నిఖిల్ ప్రస్తుతం స్వయంభు అనే భారీ బడ్జెట్ పాన్ ఇండియామూవీ లో హీరో గా నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుంది.ఇకపోతే చాలా రోజుల క్రితమే మెగా పవర్ స్టార్రామ్ చరణ్ , అభిషేక్ అగర్వాల్ నిర్మాణంలో ఇండియా గేట్ అనే సినిమా అనౌన్స్ అయ్యింది. ఇక ఇన్ని రోజుల పాటు స్వయంభు సినిమా షూటింగ్ పైనే ఫోకస్ పెట్టిన నిఖిల్ తాజాగా ఈ మూవీ ని కూడా స్టార్ట్ చేసాడు. ఈ సినిమాకు భారీ బడ్జెట్ కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీ కి దాదాపు 80 కోట్ల బడ్జెట్ కాబోతున్నట్లు సమాచారం. ఇకపోతే నిఖిల్ పై ఇంత పెద్ద బడ్జెట్ అంటే బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఓకే కానీ కాస్త యావరేజ్ టాక్ వచ్చినా కూడా ఇంత మొత్తంలో కలెక్షన్లను వేనక్కు రప్పించడం అంటే కష్టం అవుతుంది అనే వాదన సినీ ప్రేమికుల్లో వస్తుంది. ఇకపోతే తాజాగా ఈ మూవీ బడ్జెట్ గురించి ఈ మూవీ నిర్మాతలలో ఒకరు అయినటువంటి అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ ... సినిమా బడ్జెట్ ఇంత అని మేము ఇంకా ఏమి ప్రణాళిక వేసుకోలేదు. కాకపోతే సినిమాకు ఎంత అవసరమో అంత పెడతాం. అలాగే సినిమా క్వాలిటీగా రావడం కోసం కాస్త ఎక్కువ అయినా పర్లేదు అనే విషయాన్ని చెప్పవచ్చాడు. ఇది ఇలా ఉంటే రామ్ చరణ్ ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడంతో ఈ మూవీ అనౌన్స్ అయినప్పటి నుండే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.



## బిగ్‌బాస్ షో పై ఘాటు కామెంట్ చేసిన షకీలా..!



తెలుగులో మంచి గుర్తింపు కలిగిన రియాలిటీ షో లలో బిగ్ బాస్ ఒకటి. ఇప్పటివరకు బిగ్ బాస్ తెలుగులో బుల్లి తెరపై ఏడు సీజన్లను , ఓ టీ టీ పై ఒక సీజన్ ను కంప్లీట్ చేసుకుంది.కొన్ని రోజుల క్రితమే బిగ్ బాస్ ఏడవ సీజన్ పూర్తి అయ్యింది. ఇందులో పల్లవి ప్రశాంత్ గెలుపొందాడు. ఇకపోతే బిగ్ బాస్ తెలుగు ఏడవ సీజన్లోకి మొదటి 14 మంది కంటెస్టెంట్స్ ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత మరో ఐదుగురు మధ్యలో వచ్చారు. ఇక బిగ్ బాస్ సెవెన్ లో షకీలా కూడా మొదట వచ్చిన 14 మంది కంటెస్టెంట్లలో ఒకరిగా హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చింది.కానీ హౌస్ మేట్స్ తో పెద్దగా కలవకపోవడం , ఇతర కారణాల వల్ల ఈమె ఎక్కువ రోజు హౌస్ లో ఎక్కువ కాలం ఉండలేదు. ఈమె రెండవ వారమే హౌసు నుండి ఎలిమినేట్ అయింది. ఇకపోతే తాజాగా షకీలాబిగ్ బాస్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది. అసలు విషయం లోకి వెళితే...

తాజాగా ఓ ఇంటర్వ్యూలో భాగంగా షకీలా మాట్లాడుతూ ... నాకు హౌస్ లో ఆట సందీప్ , అమర్ దీప్ , ప్రియాంక , దామిని నిజాయితీగా అనిపించారు. వారి కళ్ళలో నాకు ఫేక్ న్యూస్ కనబడలేదు. ఇక శివాజీ న్యూట్రల్ గా ఉన్నాడు. అతడు మంచోడో ...

చెడ్డోడు నాకు తెలియదు. వెనకబడిన కాంటెస్టెంట్లకు మాత్రం సపోర్ట్ ఇచ్చేవాడు. పల్లవి ప్రశాంత్ మాత్రం నాకు ఏ మాత్రం నచ్చలేదు అని ఈమె చెప్పింది. ఇంకా ఆమె మాట్లాడుతూ ... కేవలం నన్ను పబ్లిసిటీ కోసమే తీసుకున్నారు. అవసరం తీరిపోయాక ఎలిమినేట్ చేసేసారు. నాకు బిగ్ బాస్ వల్ల ఒరిగింది ఏమీ లేదు. పేమెంట్ ఇచ్చారు. అందుకే నేను బిగ్ బాస్హౌస్ లోకి వెళ్ళాను అని ఏమి చెప్పింది.

## న్యాచురల్ లుక్‌లో ఆకట్టుకుంటున్న నాని..?



న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ కలిసి చేస్తున్న రెండవ సినిమా 'సరిపోదా శనివారం'. మొదట వీరి కాంబినేషన్ లో వచ్చిన అంటే..

సుందరానికి.. ఫ్లాప్ అయింది.ఈ సినిమా యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతోంది. ఈ మూవీలో నాని పోషిస్తున్న సూర్య పాత్ర శనివారాల్లో ప్రత్యేకంగా ఉంటుంది అని టీజర్ లో చూపించారు.ఆ టీజర్ లో నాని చాలా కోపంగా కనిపించారు. ఈ మూవీలో గతంలో ఎప్పుడు లేనంత సరికొత్త గెటప్ లో నాని కనిపించబొతున్నట్లు తెలుస్తోంది. సూర్య క్యారెక్టర్ లో మరో షెడ్ ను చూపిస్తూ రెండవ లుక్ ను రిలీజ్ చేశారు. ఈ లుక్ లో నాని ఎంతో న్యాచురల్ గా కనిపించే ఒక యువకుని పాత్రలో కనిపిస్తున్నారు. ఇందులో ఒక బైక్ పై ఎంతో సంతోషంగా నవ్వుతూ కనిపిస్తున్నాడు.ఇది నానికి ఉన్న ప్రత్యేకత, ఆయన క్లాస్ ఇంకా మాస్ క్యారెక్టర్స్ ను సమానంగా మెప్పిస్తారుని అని చెప్పవచ్చు. నాని పాత్రలో రెండు విభిన్నతలు కనిపిస్తున్నాయి. ఈ మూవీలో మరిన్ని సర్ ప్రైజ్ లు ఉంటాయని తెలుస్తోంది. DVV దానయ్య ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇక ఎస్‌జే సూర్య విలన్‌గా ఇంకా ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా ఈ సినిమాలో కనిపించనున్నారు.టీజర్ తోనే మూవీ టీం మంచి హైప్ క్రియేట్ చేశారు.

దీంతో ఈ సినిమాకు పాజిటివ్ హైప్ క్రియేట్ అయ్యింది.అలాగే నిర్మాతకు నాన్ థియేట్రికల్ గా మంచి డీల్స్ సెట్ అయ్యాయి. తప్పకుండా ఈ సినిమా హిట్ అవుతుంది అని మేకర్స్ చెబుతున్నారు. ఇక సరిపోదా శనివారం మూవీలో నాని పాత్ర విభిన్న క్షణాల్లో ఏ విధంగా ఉంటుందో చూడలనే ఎంతో ఆసక్తిని కలిగిస్తోంది. సూర్య పాత్రలోని విభిన్నతలు చూపించి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకునేలా చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మూవీ టీజర్ విడుదల చేసినప్పటి నుండి సినిమాపై ఎంతో ఆసక్తి పెరిగింది.


## ఓటీటీ బాటలో శర్వానంద్ 'మనమే'..!



శర్వానంద్, కృతీ శెట్టి హీరో హీరోయిన్లుగా, చైల్డ్ ఆర్టిస్టు విక్రమాదిత్య కీలక పాత్రలో నటించిన చిత్రం 'మనమే'. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన చిత్రం ఇది.జూన్ 7న ఈ చిత్రం విడుదలైంది. తాజాగా, ఓటీటీలోకి వచ్చేందుకు సిద్దంగా ఉంది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేదు.

కానీ, బాక్సాఫీసు వద్ద లాభాలను తెచ్చిపెట్టింది. శర్వానంద్, కృతీ శెట్టి జోడికి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. వీరిద్దరి నటనే సినిమాకు ప్రధాన బలం అని చెప్పవచ్చు. మనమే చిత్రం విడుదల సమయంలో బాక్సాఫీస్ బరిలో పెద్దగా సినిమాలు లేకపోవడంతో శర్వానంద్‌కు ప్లస్ అయింది. మనమే కథా నేపథ్యం చాలా బాగుంటుంది. ఇందులో వినోదంతో పాటు భావోద్వేగాలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయి. అయితే, ఈ సినిమాను ఇ?ప్పుడు ఓటీటీలో చూడొచ్చు. జూలై 12 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ మూవీ స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలపుతున్నాయి. కానీ, అధికారికంగా సమాచారం వెలువడలేదు. శర్వానంద్ ఇప్పుడో మరో సినిమా పనిలో బిజీగా ఉన్నారు.

## అంజలి.. మరోసారి అదే ప్రయోగం..?



తెలుగు అమ్మాయి అయినటువంటి అంజలి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈమె తెలుగు అమ్మాయి అయినప్పటికీ కెరియర్ ప్రారంభంలో ఈమెకు తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. అలాంటి సమయంలోనే ఈమె తమిళ సినీ పరిశ్రమ వైపు అడుగులు వేసి అక్కడ మంచి విజయాలను అందుకుంది.

ఇక ఈమె నటించిన జర్నీ మూవీ తెలుగు లో విడుదల అయ్యి సూపర్ సక్సెస్ కావడంతో ఆ తర్వాత నుండి ఈమెకు తెలుగులో అవకాశాలు దక్కుతున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే ఈమె అనేక తెలుగు సక్సెస్ ఫుల్ మూవీలలో హీరోయిన్ గాను , ఇతర ముఖ్య పాత్రలలోను నటించింది. ఇది ఇలా ఉంటే ఒకానొక సమయంలో తెలుగు సినీ పరిశ్రమలో మంచి క్రేజ్ ఉన్న ఏ నటి అయినా వేశ్య పాత్రలో నటించడానికి చాలా భయపడుతూ ఉండేవారు.

ఎందుకు అంటే వేశ్య పాత్ర ద్వారా ఒక గొప్ప నటనను ప్రేక్షకుల ముందు ఉంచవచ్చు కానీ , అలాంటి పాత్ర చేసినట్లు అయితే ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో .. ఆ తర్వాత మంచి పాత్రలు వస్తాయో రావో అనే భయంతో చాలా మంది నటి మనులు ఈ పాత్రలకు దూరంగా ఉండేవారు. కాలం మారింది. ఇప్పుడు నటీమణులు వైవిధ్యమైన పాత్రలలో నటించడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు.

ఇక ప్రస్తుతం డిఫరెంట్ పాత్రలలో నటించడానికి ఉత్సాహం చూపిస్తున్న నటి మణులతో అంజలి ఒకరు. కొన్ని రోజుల క్రితమే ఈమె గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాలో వేశ్య పాత్రలో నటించింది. ఇందులో తన నటనతో అంజలి ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఇకపోతే తాజాగా ఈ బ్యూటీ బహిష్కరణ అనే వెబ్ సిరీస్ లో కీలక పాత్రలో నటించింది. ఈ వెబ్ సిరీస్ జీ 5 ఓటిటి లో జూలై 19 వ తేదీ నుండి స్ట్రీమింగ్ కానున్నట్లు ఈ సంస్థ వారు అధికారికంగా ప్రకటించారు.

## ఏకంగా గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో సినిమా...!

కంటెంట్ క్రియేటర్ గా సోషల్ మీడియాలో ఫేమస్ అయిన నిహారికగీత సమస్త నిర్మిస్తున్న చిత్రంతో టాలీవుడ్లోకి అడుగుపెడుతుంది. ఈ మూవీ ఆమె బర్తడే సందర్భంగా విషెస్ అందిస్తూ టాలీవుడ్ లోకి వెల్కం చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది గీత ఆర్ట్స్.చెన్నైలో పుట్టిన నిహారిక బెంగళూరులో పెరిగింది. యూఎస్ కాలిఫోర్నియాలోని చాప్ యూనివర్సిటీలో ఎంబీఏ చేసింది. ఇక థియేటర్ ఆర్ట్స్ మీద చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉన్న నిహారిక తన పదో తరగతిలో యూట్యూబ్ ఇన్ఫ్లెన్సర్ గా కెరీ స్టార్ట్ చేయడం జరిగింది. వివిధ అంశాలపై ఆమె అభిమానులకి తెలిసేలా రీల్స్ చేసింది. అంటే క్రమంగా సోషల్ మీడియాలో ఎంటర్టైన్మెంట్ అండ్ కామెడీ క్వీన్ గా పేరు సంపాదించుకుంది. ఇక నిహారికకు సోషల్ మీడియాలో 6 మిలియన్ సబ్స్క్రైబర్స్ ఉన్నారు. అంటే ఇటీవల యూట్యూబ్ ఆధ్వర్యంలో జరిగిన థియేటర్స్ షేర్ చేంజ్ కార్యక్రమంలో ఇండియా నుంచి వరుసగా రెండోసారి రిప్రెజెంట్ చేసింది. ఇక కొన్ని ముఖ్యమైన సామాజిక అంశాలపై అవేర్నెస్ తెచ్చేలా నిహారిక కంటెంట్ క్రియేట్ చేస్తుంది. ఇక తాను చదువుకున్న



యూఎస్ కాలిఫోర్నియా చామ్ మాన్ యూనివర్సిటీ లో నిహారిక యనం కెరీర్ లో జరిగిన విధానంపై కేసు స్టడీ చేయడం విశేషం. ఇక టాలీవుడ్ లో కూడా నిహారిక బ్రైట్ ఫ్యూచర్ ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఆమె అభిమానులు.

## 'కెప్టెన్ మిల్లర్' చిత్రానికి అంతర్జాతీయ అవార్డ్...




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్– అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. ఈ ఏడాదిలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించిడమే కాకుండా తాజాగా అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. లండన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ' కెప్టెన్ మిల్లర్' సత్తా చాటింది. యుకె నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ధనుష్ నటించిన కెప్టెన్ మిల్లర్ ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా అవార్డ్‌ను సొంతం చేసుకున్నట్లు అరుణ్ మాథేశ్వరన్ తెలిపారు. గ్రే మ్యాన్ సినిమా ద్వారా ధనుష్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇప్పుడు ఈ అవార్డు రావడంతో ఆయన పేరు ఇప్పుడు హాలీవుడ్‌లో ట్రెండ్ అవుతుంది. పలు హాలీవుడ్ చిత్రాలతో పోటీపడినప్పటికీ విజేత కెప్టెన్ మిల్లర్ కావడంతో ధనుష్ అభిమానులు ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇక ఇదే క్యాటగిరీలో భూమి పెడ్నేకర్ కీలక పాత్రలో నటించిన 'భక్షక్' కూడా నామినేషన్‌లో చోటు దక్కించుకుంది. కానీ, అవార్డ్ అందుకోలేపోయింది. ఈ చిత్రంలో ధనుష్ నటనకు విమర్శకులు కూడా ప్రశంసలు కురిపించారు. ధనుష్‌తో పాటు, ఈ చిత్రంలో సందీప్ కిషన్, ప్రియాంక మోహన్, నివేదిత సతీష్, ఎడ్వర్డ్ సోనెన్‌బ్లిక్ కీలక పాత్రలు పోషించారు.

## ఆ యంగ్ హీరోతో అనుదీప్.. రవితేజ నో చెప్పిన మంచే జరిగిందా...?




తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపును సంపాదించుకున్న దర్శకులలో అనుదీప్ కేవీ ఒకరుఎం ఈయన పిట్ట గోడ అనే సినిమాతో దర్శకు డిగా కెరియర్ ను మొదలు పెట్టాడు. తక్కువ బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమా పెద్దగా అంచనాలు లేకుండా విడుదల అయింది. ఇక ఈ సినిమా గొప్ప విజయం సాధించకపోవడంతో అనుదీప్ కు కూడా ఈ సినిమా ద్వారా పెద్ద స్థాయిలో గుర్తింపు దక్కలేదు. ఇక ఆ తర్వాత కొంత ఎక్కువ సమయం గ్యాప్ తీసుకున్న ఈ దర్శకుడు నవీన్ పోలిశెట్టి హీరోగా ఫరియా అబ్దుల్లా హీరోయిన్గా ప్రియదర్శి , రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రలలో జాతి రత్నాలు అనే ఫుల్ లెన్త్ కామెడీ ఎంటర్టైనర్ మూవీ ని రూపొందించాడు.ఈ మూవీ అదిరిపోయే రేంజ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో అనుదీప్ కి తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు లభించింది. ఇకపోతే ఈ సినిమా తర్వాత ఈ దర్శకుడు తమిళ సినీ పరిశ్రమంలో సూపర్ క్రేజ్ కలిగిన హీరోలలో ఒకరు అయినటువంటి శివ కార్తికేయన్ తో ప్రిన్స్ అనే మూవీ ని తెరకెక్కించాడు. మంచి అంచనాలను నడుమ తెలుగు , తమిళ భాషలలో విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకులను పర్వాలేదు అనే స్థాయిలో మాత్రమే ఆకట్టుకుంది.

# స్టీవ్ జాబ్స్‌తో కలిసి పనిచేసిన ఆ రోజులు మరిచిపోలేను

'మేనేజ్‌మెంట్ అంటే.. ఉద్యోగులు చేయొద్దనుకున్న పనుల్ని ఎలాగైనా చేయించడం. 'నేనెప్పటికీ చేయలేను' అనుకునే వ్యక్తుల్లోనూ స్ఫూర్తి రగిలించి వారిని ప్రోత్సహించి ముందుకు నడిపించడం".. యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ చెప్పిన మాటలివి. కేవలం మాటల్లోనే కాదు తన కంపెనీలో పనిచేసే ఉద్యోగుల్లోనూ ఇలాంటి స్ఫూర్తి నింపుతూ ముందుకెళ్లారాయన. అందుకే స్టీవ్ జాబ్స్ సారథ్యంలో పనిచేసిన చాలా మంది ఉద్యోగులు ఆయనతో తమకు ఉన్న అనుభవాల్ని పంచుకుంటుంటారు. తాజాగా ఐఫోన్ మాజీ డిజైనర్ జోనీ ఐవ్ కూడా నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జోనీ ఐవ్.. స్టీవ్ జాబ్స్‌తో కలిసి యాపిల్‌లో పనిచేసిన కాలం తన జీవితంలో అత్యంత సంతృప్తికరమైందని చెప్పారు. తాను పనిచేసిన 15 ఏళ్లూ అసాధారణమైనవని పేర్కొన్నారు. 1992లో యాపిల్‌లో చేరగా.. దాదాపు ఐదేళ్ల తర్వాత స్టీవ్‌తో కలిసి పని చేసే ఛాన్స్ వచ్చిందన్నారు. వారిద్దరూ కలిసి పనిచేసిన మొదటి రోజు యాపిల్ డిజైన్ గురించి చర్చించిన విషయాన్ని షేర్ చేసుకుంటూ.. "స్టీవ్ జాబ్స్ నాయకత్వంలో ఏదైనా విషయాన్ని నేర్చుకోవడం విభిన్నంగా ఉండేది. అభ్యాసన ప్రక్రియ ఎంతో ఏకాగ్రతతో జరిగేది. సంక్లిష్టమైన ఆలోచనలు, భావాల్ని చాలా సులువుగా అందరికీ అర్థమయ్యేలా వివరించగలిగే అసాధారణ ప్రతిభ ఆయన సొంతం" అని స్టీవ్‌లోని నాయకత్వ పటిమను కొనియాడారు. తాను కలిసిన వారిలో స్టీవ్ జాబ్స్ ఓ అద్భుతమైన వ్యక్తి అన్నారు. 2011లో స్టీవ్ మరణం తనను వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగానూ తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఐవ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టీవ్ గురించి ఆలోచించని రోజు, ఆయనకు కృతజ్ఞతలు తెలపని క్షణమంటూ లేదని చెప్పుకొచ్చారు. జోనీ ఐవ్ గతంలో యాపిల్‌లో చీఫ్ డిజైన్ ఆఫీసర్‌గా పనిచేశారు. మ్యాక్‌బుక్, ఐఫోన్, ఐప్యాడ్, యాపిల్ వాచ్.. వంటి ఉత్పత్తులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. 25 ఏళ్ల వయసులోనే యాపిల్‌లో చేరిన ఆయన స్టీవ్‌తో కలిసి కంపెనీ కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించారు. తర్వాత 2019లో శాన్ ఫ్రాన్సిస్కోలో సొంతంగా డిజైన్ సంస్థ లవ్‌ఫ్రమ్‌ను నెలకొల్పారు.

తాజాగా ఐఫోన్ మాజీ డిజైనర్ జోనీ ఐవ్ కూడా నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జోనీ ఐవ్.. స్టీవ్ జాబ్స్‌తో కలిసి యాపిల్‌లో పనిచేసిన కాలం తన జీవితంలో అత్యంత సంతృప్తికరమైందని చెప్పారు.

తాను పనిచేసిన 15 ఏళ్లూ అసాధారణమైనవని పేర్కొన్నారు. 1992లో యాపిల్‌లో చేరగా.. దాదాపు ఐదేళ్ల తర్వాత స్టీవ్‌తో కలిసి పని చేసే ఛాన్స్ వచ్చిందన్నారు.



# తగ్గిన సిమెంట్ ధర బస్తాపై రూ.20 వరకు




సిమెంట్ ధరలు తగ్గుముఖం పట్టాయి. వర్షాకాలం కావడంతో డిమాండ్ అంతకంతకు పడిపోవడంతో సిమెంట్ తయారీ సంస్థలు తమ ధరలను తగ్గించాయి. దీంతో రాష్ట్రంలో బస్తా సిమెంట్ ధర రూ.20 వరకు తగ్గించాయి.

ప్రతియేటా వర్షాకాలంలో ధరలు తగ్గడం సహజమని డీలర్ వెల్లడించారు. ఒకవైపు వర్షాలు కురుస్తుండటం, మరోవైపు ప్రభుత్వానికి చెందిన ప్రాజెక్టులు నత్తనడకన సాగుతుండటం, రియల్ ఎస్టేట్ సంస్థలు తమ ప్రాజెక్టుల నిర్మాణాల్లో వేగాన్ని తగ్గించడం కూడా ఒక కారణమని పేర్కొన్నారు. మళ్లీ పండుగ సీజన్ నాటికి ధరలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడటంతో నూతన ప్రాజెక్టుల నిర్మాణాలు ఇప్పుడిప్పుడే వేగం పుంజుకుంటున్నాయన్నారు. 50 కిలోల అల్ట్రాటెక్ సిమెంట్ బస్తా ధర రూ.310కి దిగిరాగా, బిర్లా రూ.290, చెట్టినాడు రూ.250గాను, ప్రియా బస్తా ధర రూ.245కి తగ్గాయి. మరోవైపు, స్టీల్ ధరలు కూడా భారీగా తగ్గాయి. టన్ను ధర రూ.6 వేలు తగ్గించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సిమెంట్ రంగంలో వృద్ధి సింగిల్ డిజిట్ 2–3 శాతానికి పరిమితం కానున్నట్లు దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది.

లోక్‌సభ ఎన్నికల కారణంగా నిర్మాణ రంగంలో మందకొడి పరిస్థితులు నెలకొనడం ఇందుకు కారణమని తెలిపింది. అయినప్పటికీ 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను సిమెంట్ రంగంలో వృద్ధి 7–8 శాతంగా ఉంటుందని అంచనాను వేస్తున్నది. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, గృహ రంగాల్లో సిమెంట్‌కు డిమాండ్ అధికంగా ఉండే అవకాశాలున్నాయని పేర్కొంది. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) పథకం కింద మరిన్ని ఇళ్లు మంజూరు చేయనుండటం, పారిశ్రామిక సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతుండటం ఇందుకు కారణమని విశ్లేషించింది.

దీంతో సిమెంట్ తయారీ సంస్థలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునే పనిలో పడ్డాయి. ప్రస్తుతం సిమెంట్ రంగంలో ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్ అగ్రస్థానంలో ఉండగా, అదానీ గ్రూపు సంస్థ అంబుజా సిమెంట్ కూడా రాణిస్తున్నది. మార్చి 2015లో 45 శాతంగా ఉన్న టాప్ ఐదు కంపెనీల మార్కెట్ వాటా మార్చి 2024 నాటికి 54 శాతానికి పెరిగింది. వచ్చే ఏడాది ఇది 60 శాతానికి చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ అంచనావేస్తున్నది. అలాగే సిమెంట్ కంపెనీ నిర్వహణ లాభాలు కూడా 1–3 శాతం వరకు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపింది.

# మైక్రోసాఫ్ట్‌లో మరోసారి లేఆఫ్స్..!




ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగులను తొలగించింది. ఇప్పటికే లక్షలాది మంది ఉద్యోగులను ఇంటిబాట పట్టించిన కంపెనీ తాజాగా మరోసారి లేఆఫ్స్ ప్రకటించింది. వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న పలు బృందాలకు చెందిన వారిని తొలగించినట్లు 'గ్రీన్‌వైర్' మీడియా పేర్కొంది. అయితే, కంపెనీ ఎంత మంది ఉద్యోగులను తొలగించిందనే వివరాలను మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. వివరాలు వెల్లడించేందుకు కంపెనీ నిరాకరించినట్లు తెలిపింది. అయితే, ఉద్యోగాలను కోల్పోయిన పలువురు లింక్డిన్ వేదికగా పోస్టులు పెడుతున్నారు. దాన్ని బట్టి చూస్తే ప్రోడక్ట్, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తున్నది.

గతేడాదిలో మైక్రోసాఫ్ట్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2.32 లక్షల నుంచి 2.27 లక్షలకు చేరింది. వ్యాపార నిర్వహణలో సంస్థాగత, శ్రామిక శక్తిలో మార్పులు సాధారణమేనని మైక్రోసాఫ్ట్ అధికార ప్రతినిధి పేర్కొన్నాన్నారు.

కస్టమర్లు, భాగస్వాములకు మెరుగైన సేవలు అందించడంతోపాటు సంస్థ వృద్ధికి ఆస్కారం ఉన్న విభాగాలపై వ్యూహాత్మకంగా పెట్టుబడులను కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

# వ్యవసాయ రుణాలకు ప్రత్యేక కేంద్రాలు:




వ్యవసాయ రుణాల కోసం అగ్రికల్చరల్ సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెల్స్ పేరుతో 35 ప్రత్యేక కేంద్రాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రారంభించింది. ఇప్పటికే గృహరుణాల వంటివి మంజూరు చేసేందుకు ఆర్ఏసీపీసీ (రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్)లను ఎస్‌బీఐ నిర్వహిస్తున్న సంగతి విదితమే.

డిజిటల్ బ్యాంకింగ్ అనుభూతిని పెంచేందుకు తన యాప్‌లకు మరిన్ని ప్రత్యేకతలను జోడించింది. వీటితో సహా మొత్తం 11 కొత్త కార్యక్రమాలకు తన 69వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎస్‌బీఐ శ్రీకారం చుట్టింది.

డిజిటల్ చెల్లింపుల అనుభూతిని విస్తరించేందుకు రెండు కొత్త ప్రత్యేకతలను ఎస్‌బీఐ పరిచయం చేసింది. బీమ్ ఎస్‌బీఐ పే యాప్‌లో 'టాప్ అండ్ పే' సదుపాయంతో పాటు, యోనో యాప్‌లో 'మ్యూచువల్ ఫండ్స్‌పై డిజిటల్ రుణాలను అందించేందుకు' శ్రీకారం చుట్టినట్లు తెలిపింది. ఇళ్ల పైకప్పులపై సౌరపలకలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా, సౌర విద్యుదుత్పత్తికి కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం సూర్య ఘర్ పథకం కింద రుణాలు ఇచ్చేందుకు ఎస్‌బీఐ 'సూర్య ఘర్ లోన్' పథకాన్ని ప్రారంభించింది.

10 కిలోవాట్ సామర్థ్యం వరకు సౌర విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఎంఎన్ఆర్ఈ/ ఆర్ఈసీ పోర్టల్‌లో దరఖాస్తు నమోదు దగ్గర నుంచి రుణ మంజూరు వరకు పూర్తి ప్రక్రియ ఎస్‌బీఐ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారానే జరగనుంది.

ఎన్ఆర్ఐ వినియోగదార్ల కోసం పంజాబ్‌లోని పటియాలాలో రెండో గ్లోబల్ ఎన్ఆర్ఐ సెంటర్‌ను (జీఎన్‌సీ) ఎస్‌బీఐ ప్రారంభించింది. న్యాయవాద సమాజానికి మరింతగా సేవలందించేందుకు హైకోర్టు శాఖలను రీడిజైన్ చేసే కార్యక్రమానికి ఎస్‌బీఐ శ్రీకారం చుట్టింది. గృహ రుణాల మంజూరు ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చినట్లు ఎస్‌బీఐ తెలిపింది. రుణ దరఖాస్తు ప్రక్రియ ఏయే దశల్లో ఉందనే విషయాన్ని ఎస్ఎమ్ఎస్‌లు, మెయిల్ ద్వారా రుణ గ్రహీతలకు తెలియజేస్తున్నామని పేర్కొంది.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు..





కార్లు కొనాలని అనుకునే వారిలో విభిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి. కొందరు సింపుల్ గా కార్యాలయం, ఫ్యామిలీ అవసరాలకు మాత్రమే కార్లు కొంటారు. మరికొందరు మాత్రం హై ఫై రేంజ్ లో ఉండాలని కోరుకుంటారు.

అయితే ఇంకొందరు మాత్రం రేసింగ్ మోడల్ కార్లను కోరకుంటారు. ఇలాంటి వేరియంట్లో వచ్చేవి కొన్ని మాత్రమే అయినప్పటికీ ఇవి ప్రత్యేకంగా నిలుస్తుంటాయి. లేటెస్ట్ గా ఓ రేసింగ్ కారు 2 నిమిషాల్లో ల్యాప్ ను పూర్తి చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో తన పేరును నమోదు చేసుకుంది. ఇంతకీ ఆ కారు ఏదో చూద్దాం.. టాటా కంపెనీ నుంచి బెస్ట్ మోడల్స్ మార్కెట్లోకి వచ్చాయి. ఈ కంపెనీ నుంచి లేటెస్ట్ గా అల్ట్రోజ్ రేసర్ వేగవంతమైన రేసింగ్ కారుగా అవతరించింది. తమిళనాడులోని రేసింగ్ ట్రాక్ లో దీనిని పరీక్షించారు. కేవలం 2.21 నిమిషాల్లో ఈ మోడల్ ల్యాప్ ను పూర్తి చేసింది. దీంతో ఇప్పటి వరకు ఉన్న i20 ఇన్ లైన్, మారుతి సుజుకీ ఫ్రంట్ ను ఆల్ట్రోజ్ రేసర్ దాటేసింది. ఈ విషయాన్ని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ తన అధికారిక ఖాతాలో వివరించింది. కోయంబత్తూరు ఆటో స్పోర్ట్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ రేస్ ట్రాక్ లో అల్ట్రోజ్ రేసర్ ను జూన్ 5న పరీక్షించినట్లు ఐబీఆర్ తెలిపింది. అయితే టాటా అల్ట్రోజ్ రేసర్ స్పోర్ట్స్ ఎడిషన్ ను ఆ తరువాత జూన్ 7న మార్కెట్లోకి తీసుకొచ్చారు. దీనిని రూ.9.49 లక్షల ధరకు నిర్ణయించారు. రిలీజ్ అయినప్పటి నుంచి ఈ మోడల్ అనేక విజయాలను సొంతం చేసుకుంది.

హ్యాచ్ బ్యాక్ కారు అయినప్పటికీ 5 స్టార్ క్రాస్ రేటింగ్ పొంది స్పోర్టీ కారుగా నిలిచింది. అలాగే ఇందులో ఎలక్ట్రిక్ సన్ రూఫ్, వైర్ లెస్ చార్జింగ్, వెంటిలేటేడ్ సీట్లతో అన్ని హంగులు కలిగిన మొదటి హ్యాచ్ బ్యాక్ గా నిలిచింది. అలాగే 360 డిగ్రీ కెమెరా కూడా ఇందులో ఉన్న మొదటి కారుగా నిలిచింది. అత్యంత వేగవంతమైన కారు కోసం చూసేవారికి ఇది బెస్ట్ కారు అని చాలా మంది కొనియాడుతున్నారు.

# స్టాక్ మార్కెట్ రికార్డ్




స్టాక్ మార్కెట్ వరుసగా నాలుగో రోజు కూడా తుఫాన్ వేగంతో పెరుగుదలను నమోదు చేసింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలు సరికొత్త రికార్డు స్థాయిలకు చేరుకున్నాయి. విశేషమేమిటంటే.. గురువారం నాటి ట్రేడింగ్‌లో కేవలం 45 నిమిషాల వ్యవధిలోనే ఇన్వెస్టర్లు రూ.2.71 లక్షల కోట్లు రాబట్టారు. జూలై నెలలో ఇప్పటివరకు దేశంలోని దాదాపు 18 కోట్ల మంది పెట్టుబడిదారులు దాదాపు రూ.9లక్షల కోట్లు ఆర్జించారు. స్టాక్ మార్కెట్ నిరంతరం రికార్డులు సృష్టిస్తోంది.

జూలై నాలుగో ట్రేడింగ్ రోజున సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కొత్త స్థాయిలకు చేరుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ మ ప్రధాన సూచీ సెన్సెక్స్ 178.75 పాయింట్ల తో 80,165.55 పాయింట్ల రికార్డు స్థాయికి చేరుకుంది. కాగా, గురువారం సెన్సెక్స్ 80,321.79 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్ 109 పాయింట్ల లాభంతో 80,095.58 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. జూలై నెలలో సెన్సెక్స్ 1.72 శాతం పెరిగింది. మరోవైపు, ట్రేడింగ్ సెషన్‌లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ ప్రధాన ఇండెక్స్ కూడా కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. నిఫ్టీ 52.15 యింట్ల పెరుగుదలతో 24,336 పాయింట్ల రికార్డు స్థాయికి చేరుకుంది.

# ఎలాన్ మస్క్ చైనా పర్యటన ఆంతర్యం ఏంటి?

ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ కార్ల తయారీ కంపెనీ 'టెస్లా' భారత్ లోకి ప్రవేశించేందుకు మరోసారి బ్రేక్ పడింది. ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ భారత్ లో తన పెట్టుబడి ప్రణాళికను వాయిదా వేసుకున్నారు. అంతకు ముందు ఎలాన్ మస్క్ తన ప్రతిపాదిత భారత పర్యటనను వాయిదా వేసుకొని హఠాత్తుగా చైనాలో కనిపించడం గమనార్హం. భారత అధికారులతో సంబంధాలు తెగిపోయాయి!

బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా భారతీయ అధికారులతో తన కమ్యూనికేషన్ను నిలిపివేసింది. దేశంలో తన పెట్టుబడి ప్రణాళికలను వాయిదా వేసింది. 2024, ఏప్రిల్ లో టెస్లా సీఈఓ భారత పర్యటనను ప్రతిపాదించారని, ఆయన ప్రధాని నరేంద్ర మోదీని కలవాల్సి ఉందని, అయితే మస్క్ చివరి క్షణంలో తన పర్యటనను వాయిదా వేసుకున్నారని పేర్కొంది. మస్క్ అకస్మాత్తుగా చైనాలోని బీజింగ్ లో కనిపించారు.

చైనాలో, పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో టెస్లా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెక్నాలజీని కూడా ఆయన ఆవిష్కరించినట్లు వార్తలు వచ్చాయి. చైనా పర్యటన సందర్భంగా టెస్లా భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై మస్క్, చైనా ప్రధాని లీ కెకియాంగ్ చర్చలు



జరిపారు. ఒక నివేదిక ప్రకారం.. టెస్లా ప్రస్తుత ఆర్థిక సమస్యల కారణంగా, కంపెనీ ప్రస్తుతం భారతదేశంలో కొత్త పెట్టుబడులను ప్లాన్ చేయడం లేదు.

టెస్లా గ్లోబల్ డెలివరీలో వరుసగా రెండో త్రైమాసిక క్షీణతను చూసింది. దీనికి తోడు చైనాలో కూడా ఈ కంపెనీ గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఇదిలా ఉంటే తాజాగా కంపెనీలో లే ఆఫ్స్ ప్రకటించారు మస్క్. అంతే కాదు మెక్సికోలో టెస్లా కొత్త ప్లాంట్ నిర్మాణం కూడా ఆలస్యమవుతోంది. విదేశీ కార్ల తయారీదారులకు భారత్ ఎలక్ట్రిక్ వాహనాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో మస్క్ భారతదేశాన్ని సందర్శించాలని అనుకున్నారని, ఈ సమయంలో భారతదేశంలో భారీ పెట్టుబడుల గురించి చర్చలు కూడా ముమ్మరం అయ్యాయని అధికారులు చెప్పారు.

# సాంకేతికత సమగ్ర ప్రభావాన్ని వివేకంతో అధ్యయనం చేయగలిగితే మరింత అభివృద్ధి సాధించగలం

- రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలో ఆరాదేకు జస్టిస్ జె ఎస్ వర్మ జాతీయ అవార్డు ప్రధానం
- సీనియర్ జర్నీ లిస్టు దిలీప్ రెడ్డికి ఎన్ నరోత్తం రెడ్డి జాతీయ అవార్డు ప్రధానం
- నల్సార్ విశ్వవిద్యాలయం ప్రపంచంలోనే ఉత్తమ విశ్వవిద్యాలయంగా ఎదగాలి











**శామీర్ పేట, (గరుడ వార్త) :** మానవ జీవితాల్లో సాంకేతికత సమగ్ర ప్రభావాన్ని వివేకంతో అధ్యయనం చేసి న్యావాద సోదర భావంతో నిర్వహించాలని అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఆర్ వెంకటరమణి ఆకాంక్షించారు. శనివారం మండల కేంద్రం శామీర్ పేట నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ అధ్యక్షతన నల్సార్ ఛాన్సలర్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే ఆధ్వర్యంలో క్యాపిటల్ ఫౌండేషన్ వార్షిక ఉపన్యాసం, అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వెంకటరమణి ప్రసంగిస్తూ టెక్నాలజీ, లా, హ్యూమానిటీ అనే అంశాలపై మాట్లాడారు. ఆలోచింపజేసే ఉపన్యాసంలో ఆయన చట్టాన్ని భవిష్యత్ సాంకేతికతల సంక్లిష్ట అపారతను ఎదుర్కోవటానికి ఉపయోగపడే సామర్థ్యాన్ని తెలియజేశారు. సాంకేతికతను నియంత్రించడంలో వివేకం, జాగ్రత్తలు, చట్టబద్ధత, నియంత్రణ ప్రభావం, సామాజిక అవసరాల పట్ల మాట్లాడాలని ఆయన తెలిపారు. సామాజిక సేవల మాధ్యమం, సామాజిక అవసరాల కు అవసరమైన కనెక్షన్ల అమలు చేయడం పట్ల మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలసరి న్యాయ విశ్వవిద్యాలయం అంచలంచలుగా ఎదుగుతుందన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ గుర్తింపును పొందడం ఎంతో గర్వకారణమని తెలిపారు. నల్సార్ దేశంలో ఎంతోమంది విద్యార్థులను గొప్ప న్యాయవాదులను తయారు చేస్తోందని ఆయన ప్రశంసించారు. నల్సార్ కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి చెప్పారు.

**ఘనంగా అవార్డుల ప్రధానం...**

ఈ సమావేశంలో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ వారు పలువురు న్యాయమూర్తులను, న్యాయవాదులను, జర్నలిస్టులను, సంఘ సేవకులను, సంఘసంస్కర్తలను గౌరవిస్తూ వారికి అవార్డులను ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే కు జస్టిస్ వర్మ జాతి అవార్డును ప్రధానం చేశారు. అలాగే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీకి జస్టిస్ దీపాంకర్ ప్రసాద్ గుప్తా సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా అవార్డును, గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అజయ్ లాంబాకు జస్టిస్ పిఎన్ భగవతి జాతి అవార్డును, హైదరాబాదు యూనివర్సిటీ ప్రముఖ ప్రొఫెసర్ గోవర్ధన్ మెహతా కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పరాగ్ పి త్రిపాటికి కె వేణుగోపాల్ అటార్నీ జనరల్ జాతి అవార్డును, ఇండియా బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లావాసియా అటార్నీ జనరల్ ఎస్ఎస్ నాగానందుకు కె పరాశరన్ జాతీ అవార్డును, సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డికి ఎన్ నరోత్తం రెడ్డి జాతీయ అవార్డును, హెల్త్ కేర్ అండ్ ఎన్విరాన్మెంటల్ జస్టిస్ యాక్టివిస్ట్ డాక్టర్ అల్లాని కిషన్ రావుకు ఎన్విరాన్మెంట్ అండ్ హెల్త్ కేర్ నేషనల్ అవార్డును, రాష్ట్ర ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ అండ్ గ్లోబల్ బయోడైవర్సిటీ సొల్యూషన్స్ డైరెక్టర్ కే తులసిరావుకు ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ నేషనల్ అవార్డును, పరిశోధకుడు, ప్రచారకర్త, న్యాయకర్త, డాక్టర్ దొంతి నరసింహారెడ్డికి డాక్టర్ శివాజీ రావు అవార్డును, మాజీ డి కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్యాపిటల్ ఫౌండేషన్ జాతీయ అవార్డును క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్, భారత సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ పట్నాయక్, నల్సార్ ఛాన్సలర్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నల్సార్ వైస్ ఛాన్సలర్ శ్రీకృష్ణదేవరావులు ఎంతో ఉత్సాహంగా ప్రధానం చేశారు.

**నల్సార్ తెలుగు కోర్సును ప్రారంభించిన మంత్రి....**

ఈ సమావేశంలో నల్సార్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన ఆన్లైన్లో తెలుగు కోర్సును రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే నరసారా ఆధ్వర్యంలో నూతనంగా ప్రచురించిన భారత రాజ్యాంగం తెలుగు అనువాదం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ఆహుతులకు న్యూఢిల్లీ క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ సెక్రటరీ జనరల్ డాక్టర్ వినోద్ సేథి ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ పార్టీ ఫిరాయింపులను




వనపర్తి జూలై 6: రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కి బహిరంగ లేఖ రాశారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2014నుండి 2018వరకు అధికారంలో ఉన్నప్పుడు ఇరు రాష్ట్రాల విభజన చట్టాలలోని అంశాలు పరిష్కారానికి చొరవ చూపని చంద్రబాబు నేడు శిష్యుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే విభజన అంశాలు గుర్తుకు వచ్చి తెలంగాణ రావడం వెనుక కుట్ర వుందని పరోక్షంగా తెలంగాణ పాలించడానికి వేస్తున్న అడుగులు అని తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమస్యల కోసం వస్తున్న చంద్రబాబుకు పెద్ద యెత్తున తోరణాలు ఫ్లెక్సీలు కట్టి స్వాగతం పలకడంతో మరోసారి తెలంగాణను కబలించడానికి అని అన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తులు ఏకమై బి.ఆర్.ఎస్ అధినేత కె.సి.ఆర్ గుర్తులు చేరిపేయాలన్న కుట్ర జరుగుతుంది అని అన్నారు.


# గ్రామ కంఠం భూములను, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్



మద్దూర్ జులై 06): నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో యస్ సి ఆర్ పి యస్ ప్రెసిడెంట్ వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నరసింహ ఎమ్మార్వో మహేష్ గౌడ్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా భూమిని యస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా జిల్లా,మద్దూర్ మండలం, అక్రమంగా నిర్మించిన సి హెచ్ లోని వివిధ గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా, ఏ అధికారిని కూడా సంప్రదించకుండా, గ్రామకంఠ భూమిని ఆక్రమించి, అక్రమ చర్చి ల నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే కొద్ది మంది దళితులు క్రైస్తవులుగా మారినప్పటికీ, అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్న వారిని గుర్తించివారికి బీసీ –సీ(1950 రాష్ట్ర పతి ఉతర్వులు ఆర్టికల్ 341ప్రకారం )సర్టిఫికెట్లు మంజూరు చేసి,ఇన్ని రోజులు అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్లు అనుభవించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఇప్పటికే అనేకసార్లు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్ల వల్ల, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై స్పష్టమైన శాఖపరమైన చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఉద్యమాలు నిర్మించి, రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో యస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సి బి వెంకటేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకండి






## - జిల్లా జడ్జి రాజేష్ బాబు




(నాగర్ కర్నూల్ బ్యూరో:జులై 6)

యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగర్ కర్నూల్ జిల్లా జడ్జి డి. రాజేష్ బాబు అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి రాజేష్ బాబు మాట్లాడుతూ చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతలభారిన పడతారన్నారు.

యువత తమ జీవితాన్ని చేతులారా నాశనం చేసుకోవద్దని సూచించారు.మాదకద్రవ్యాలు వాడే వాళ్లలో తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని ఆయన సూచించారు.ముఖ్యంగా విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యం కోసం కెరియర్ చదువు పై మాత్రమే దృష్టి సారించాలని,తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు మసులుకోవాలని సూచించారు.ఎన్డీపీ ఎస్ యాక్ట్-1985పై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాలు కలిగి ఉండడం,సేవించడం,సరఫరా చేయడం,తయారీ క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని కఠినశిక్షలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అలవాటుతో విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు.

కళాశాలలు,పాఠశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాలను అలవాటు చేస్తే ముఠాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

అలాంటి వాటిని అరికట్టేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

ఒక విద్యార్థి మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఆ కుటుంబం మొత్తం నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అనుపమ శర్మ, న్యాయవాదులు విద్యార్థులు తదితరులు ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు పాల్గొన్నారు.

# జిల్లాలోనీ అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్

## - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

(నాగర్ కర్నూల్:జులై 6)



మైనర్ డ్రైవింగ్ చేసేవారి యొక్క వాహనాలను,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి వాహనాలను మరియు నెంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపే వారి యొక్క వాహనాలను సీజ్ చేయాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ నాథ్ ముఖం జారీ చేశారు. జిల్లాలో శనివారం రోజు నుండి వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపే వారి యొక్క వాహనాలను , మైనర్ డ్రైవింగ్ చేసే వారి యొక్క వాహనాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి యొక్క వాహనాలను సీజ్ చేయడం జరుగు తిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మైనర్ అయిన బాలురకు వాహనాలను ఇవ్వరాదని తెలిపారు.అలాగే నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాహనాలని నెంబర్ ప్లేట్లు పెట్టుకోవాలని సూచించారు. డ్రింక్ చేసి వాహనాలు నడప రాదని డ్రింక్ చేసి వాహనాలు నడిపితే జరగరానిది ఏమైనా జరిగితే మన కుటుంబం రోడ్డు బారిన పడుతుందని,కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకొని డ్రింక్ చేసి వాహనాలు నడపవద్దని సూచించారు.

# నూతన చట్టాలపై అవగాహన సదస్సు...




మద్దూర్ జులై 06):

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నారయణ పేట ఆధ్వర్యములో వివిధ రకాల చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ మాట్లాడుతూ.. భాదితులు ఉచిత న్యాయము ఎలా పొందాలో,మరియు చట్టాలను అతిక్రమించి ప్రవర్తిస్తే శిక్షలు ఎలా ఉంటాయో వివరించారు. బాలల హక్కులు,బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్గించారు.అలాగే ఆర్థిక నేరాల నిరోధకములపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమములో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, స్పెషల్ పబ్లిక్ ప్రాస్యూక్యూటర్ విజయ్ శ్రీధర్,ఎంపిడిఓ జయ రాములు, ఎమ్మార్వో మహేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు , ఎంపీ ఓ రామన్న , వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,పంచాయతీ కార్యదర్శులు, వివిధ గామాల నుంచి వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులును అభినందించిన జిల్లా ఎమ్మెల్యేలు



అచ్చంపేట: అచ్చంపేట మున్సిపాలిటీ నూతన చైర్మన్గా ఎన్నికైన గార్లపాటి శ్రీనివాసులును శనివారం సాయంత్రం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మేఘారెడ్డి, వీర్లపల్లిశంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుల్ల రాజేష్ రెడ్డిలు అభినందించారు. రాజకీయంగా అవకాశం ఇచ్చిన మున్సిపల్ చైర్మన్ పదవిని ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పాలన అందించాలని వారు మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులకు సూచించారు. అందరి సమిష్టి కృషితో అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని అందుకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతోపాటు తమ వంతు సహకారం అందిస్తామని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు నూతన చైర్మన్ కు భరోసా ఇచ్చారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com